ఆమనగల్లులో రూ.5లక్షల నగదు పట్టివేత

ఆమనగల్లు అక్టోబర్17,ప్రభాతవార్త :
ఆమనగల్లు పట్టణంలో బస్టాండ్‌లో మంగళవారం సాయంత్రం స్థానిక పోలీసులు ఆధారాలు లేని ఐదు లక్షల నగదు పట్టుకున్నారు.ఏఎస్ఐ బాల్ రెడ్డి కానిస్టేబుల్ శివకుమార్ ,శివశంకర్‌ల బృందం తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా తారాసపడిన కడ్తాల మండలం రావిచేడు గ్రామానికి చెందిన చేగురి మహేష్ వద్ద ఆధారాలు లేని ఐదు లక్షల నగదును పట్టుకున్నట్లు ఎస్సై బలరాం నాయక్ తెలిపారు.కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వివరించారు.కాగా ఎన్నికల నేపథ్యంలో ఆధారాలు లేని సొమ్మును కేసు నమోదు చేస్తామని బలరాం నాయక్ హెచ్చరించారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

ఎన్నికల్లో సెక్టోరియల్ అధికారుల పాత్ర కీలకం

-మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ -ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రం పరిశీలన
-పోలింగ్ కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలి

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశమందిరంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతమ్,పాల్గొన్న అదనపు కలెక్టర్, అధికారులు, తదితరులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి అక్టోబరు 17, ప్రభాతవార్త
ఈ ఎన్నికల్లో సెక్టోరియల్ అధికారుల పాత్ర కీలకమని, బాధ్యతాయుతంగ ఉండి సమన్వయంతో విధులు నిర్వహించాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ స్పష్టం చేశారు. మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సెక్టోరియల్ అధికారుల ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగ కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన సెక్టోరియల్ అధికారులతో పాటు ప్రతి నియోజకవర్గానికి సంబంధించి పది మంది చొప్పున మాస్టర్ ట్రైనర్లను ఎంపిక చేసి వారికి ప్రిసైడింగ్ అధికారులకు సంబంధించిన ఎన్నికల విధులపై శిక్షణ ఇవ్వటం జరిగిందన్నారు. శిక్షణ పొందిన అధికారులు పోలింగ్ అధికారులు, అసిస్టెంట్ పోలింగ్ అధికారులకు శిక్షణ ఇవ్వాల్సి ఉంటుందన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రశాంత వాతారణంలో జరగటానికి అధికారులు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, జిల్లా ఎన్నికల శిక్షణ అధికారులు జిల్లా బిసిసంక్షేమ అధికారి కేశురామ్, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణారెడ్డి, జడ్పీసిఇఓ దేవసహాయం, జిల్లా స్థాయి ఎన్నికల శిక్షకులు తిరుమలేశ్, తదితరులు పాల్గొన్నారు.

..జిల్లాలోని డిస్ట్రిబ్యూషన్ కేంద్రం పరిశీలన
మేడ్చల్ జిల్లాలోని కూకట్‌పల్లి జెఎన్‌టియులో డిస్ట్రిబ్యూషన్ కేంద్రం,రిసెప్షన్ టెంపరరీ స్ట్రాంగ్‌రూమ్, పోలింగ్ కేంద్రాలను మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ సందర్శించి పరిశీలించారు. మంగళవారం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలోని కూకట్‌పల్లి జెఎన్‌టియు డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో పూర్తి మౌళిక వసతులు కల్పించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండ చూడాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. అధికారులు సమన్వయంతో ఉంటూ పోలింగ్ కేంద్రాల్లో ర్యాంప్, మంచినీరు, విద్యుత్ సౌకర్యం, పర్నిచర్, టాయిలెట్లు, తప్పనిసరిగ ఉండేలా చూడాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని రకాల సౌకర్యాలు కల్పించటానికి సంబంధిత ఎన్నికల అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ గౌతమ్ సూచించారు. కలెక్టర్ వెంట ఆర్ఓ శ్యామ్‌ప్రకాశ్, ఎఆర్ఓ రమేశ్, ఎఇఆర్ఓలు ఆయాశాఖల అధికారులు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పరిధిలోని కూకట్‌పల్లిలోని జెఎన్‌టియులో ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని కలెక్టర్ గౌతమ్ సందర్శించి పరిశీలించిన దృశ్యం



మారుతున్న షాద్‌నగర్ రాజకీయ సమీకరణాలు..

- బలం పుంజుకుంటున్న కాంగ్రెస్
- కష్టపడితే కంచుకోట కాంగ్రెస్‌దేనా

షాద్‌నగర్, అక్టోంబర్ 17 (ప్రభాతవార్త) :
తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్ది షాద్‌నగర్ నియోజకవర్గంలో రాజకీయ సమీకరణాలు పూర్తిగా మారిపోతున్నాయా అంటే అవును అనే సమాదానమే వినిపిస్తుంది. గత రెండు మూడు రోజులుగా షాద్‌నగర్ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. బీఆర్ఎస్ - కాంగ్రెస్ పార్టీల మధ్య నువ్వా - నేనా అనే విధంగా పోటా పోటీ పెరిగిపోతుంది. అధికార పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అంజయ్యయాదవ్‌కు ముఖ్యమంత్రి కేసీఆర్ బీ - ఫామ్ అందజేయడంతో నిరాశ చెందిన మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, జడ్పీటీసీలు వెంకట్‌రాంరెడ్డి, తాండ్ర విశాల శ్రవణ్‌రెడ్డిలు ఒక్కసారిగా బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమాక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. దీంతో నియోజకవర్గంలో కాంగ్రెస్ బలం పుంజుకుంటున్నట్లు స్పష్టంగా అర్థమవుతుంది.

సూత్రదారి అతడే....

కాంగ్రెస్ పార్టీకి కంచుకోట షాద్‌నగర్ గడ్డ. గతంలో ఇక్కడ కాంగ్రెస్ పార్టీ 9 సార్లు విజయధూంధుబి మ్రోగించింది. అయితే అనూహ్యంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ పాగా వేసింది. దీంతో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ నియోజకవర్గంపై పూర్తి పట్టు సాధించి, అధిక శాతం నాయకులను బీఆర్ఎస్ పార్టీలో చేర్చుకొని ప్రతిపక్షాలు లేకుండా చేశారంటే అతిశయోక్తి లేదు. కానీ ఎన్నికలు సమీపిస్తుండటంతో బీఆర్ఎస్ పార్టీకి వరుసగా షాక్‌లు తగులుతున్నాయి. సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు తదితర అనుచర వర్గంతో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీకి స్వస్తి పలికారు. దీంతో కాంగ్రెస్ పార్టీ క్రమంగా నియోజకవర్గంలో పుంజుకుంటుంది. పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడానికి సూత్రదారిగా వీర్లపల్లి శంకర్ వ్యవహరిస్తున్నాడు.

వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్న వీర్లపల్లి.
గడిచిన 4 సంవత్సరాలను తీసుకుంటే కష్ట కాలంలో కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన వీర్లపల్లి శంకర్ తన రాజకీయ అనుభవాన్ని ఉపయోగించి నియోజకవర్గంలో పూర్తి పట్టు సాధించాడు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రతో వీర్లపల్లి శంకర్ పేరు రాష్ట్రం నుంచి ఢిల్లీ పెద్దల వరకు వినిపించేలా చేశారు. ఉమ్మడి పాలమూరు జిల్లా నుంచి రంగారెడ్డి జిల్లా మీదుగా వెళ్లిన ఈ యాత్రను వీర్లపల్లి శంకర్ ముందుండి నడిపించి దిగ్విజయం చేశారు. అదే క్రమంలో టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు ఏ కార్యక్రమం చేపట్టిన ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో వీర్లపల్లి శంకర్ ముందుండటంతో రేవంత్‌రెడ్డి ప్రియశిష్యుడిగా మారిపోయాడు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం ఎందరో ప్రయత్నించిన, మరేందరో వీర్లపల్లి శంకర్‌కు రాకుండా అడ్డుకున్న తన పనితనంతో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి టికెట్ సాధించుకున్నాడు. ఎన్ని అవరోధాలు వచ్చిన, ఎంత మంది తెర వెనుక రాజకీయాలు చేసిన తను అనుకున్న గమ్యానికి చేరుకోవడానికి నిత్యం ప్రజల మధ్యే ఉంటే వారి సమస్యలను తనవిగా భావించి వారికి తన వంతు సహాయ సహకారాలు అందించడంలో వీర్లపల్లి శంకర్ సఫలీకృతుడయ్యారు.

మిగిలింది.... అధికారమేనా...
కష్టపడితే కంచు కోట కాంగ్రెస్‌దే అని నమ్మిన వీర్లపల్లి శంకర్ ఆ దిశగా తన రాజకీయ అనుభవంతో దూసుకుపోతున్నాడు. ముఖ్యంగా సామాన్య కార్యకర్త నుంచి నాయకుడి వరకు ప్రతి ఒక్కరి కలుపుకుపోతూ పార్టీలోని అవరోధాలను ఒక్కొక్కటిగా నిలువరిస్తు అధికారమే లక్ష్యంగా సాగుతున్నాడు. ఇక మిగిలింది అధికారం దక్కించుకోవడం ఒక్కటే ఉందని కాంగ్రెస్ శ్రేణులు సహితం ఆశభావం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా గడిచిన రెండు పర్యాయాల ఎన్నికల కంటే ఈ ఎన్నికలే అటూ అధికార పార్టీకి, ఇటు ప్రతిపక్ష పార్టీలకు ఒక సవాల్‌గా మారనుంది. నియోజకవర్గంలో అంజయ్యయాదవ్‌ను ఢీకొట్టే విధంగా వీర్లపల్లి శంకర్ తన శక్తిని పెంచుకుంటున్నాడు. మరీ చూడాలి వచ్చే ఎన్నికల్లో ఎవరు సత్తామేరకు రాణిస్తారో... ఎవరూ ఓడిపోతారో... అంతా ఓటర్ చేతిలోనే ఉంది.

సిఎం బహిరంగ సభకు ఏర్పాట్లు పూర్తి

-గుండ్లపోచంపల్లిలో నేడు సీఎం బహిరంగ సభ
-ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

గుండ్లపోచంపల్లిలో సీఎం సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

మేడ్చల్, అక్టోబర్ 17. ప్రభాతవార్త ః
మేడ్చల్ జిల్లా పరిధిలోని గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో నేడు నిర్వహించబోయే సీఎం కేసీఆర్ బహిరంగ సభకు పూర్తి ఏర్పాట్లు చేశారు. మున్సిపల్ పరిధిలోని రైల్వే బ్రిడ్జి సమీపంలోని 44వ జాతీయ రహదారికి అనుకుని ఉన్న 30 ఎకరాల స్థలంలో సభకు ఏర్పాట్లు చేసి వాహనాల పార్కింగ్‌కు సమీపంలోని ఖాళీ స్థలాన్ని కేటాయించారు. నేడు నాయంత్రం 4 గంటలకు ప్రారంభం కానున్న ఈ సభకు 60 వేల పై చిలుకు మంది పాల్గొననున్నారని, అందుకు తగిన విదంగా ఏర్పాట్లు చేశారు, సభా ప్రాంగణంలో సభా వేదిక షెడ్డు, వీఐపీలు ప్రత్యేక గ్యాలరీ, స్వాగత ద్వారం ఏర్పాటు చేశారు. మంత్రి మల్లారెడ్డి దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షించారు. అందే విదంగా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుతో కలిసి సభా ప్రాంగణంలో పర్యటించి ఏర్పాట్లను మంత్రి పరిశీలించారు. నియోజకవర్గం నుండి తరలి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా ఏర్పాట్లు చేశామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. వచ్చే ఎన్నికల్లో మేడ్చల్‌లో బీఆర్ఎస్ విజయం తద్యమని, బారీ మెజార్టితో గెలువబోతున్నానని చెప్పారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు సభా విజయానికి పాటు పడుతున్నారని, సభను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ మహేందర్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, దయానంద్ యాదవ్, రమేష్, మల్లికార్జున్ ముదిరాజ్, విష్ణుచారీ, మణికంత, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

2004 సీన్ రిపీట్!

- ఇబ్రహీంపట్నం టిక్కెట్ కామ్రేడ్లకేనా?
- తమ్మినేని వీరభద్రమే సిపిఎం అభ్యర్థి?
- కాంగ్రెస్,సిపిఎం మధ్య పొద్దుపొడిచేనా
- కాంగ్రెస్ అధికారంలోకి రావాలంటే సిపిఎం ఓటు అవసరం
- అందుకే మొదటి జాబితాలో ఇ.పట్నం అభ్యర్థి ప్రకటనకు బ్రేక్

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 17, ప్రభాతవార్త:
తెలంగాణలో ఎన్నికలకు నగారా మొగింది.పార్టీల మధ్య పొత్తులు, ఎత్తులు,చర్చలు జోరుగా సాగుతున్నాయి.ఈ తరుణంలో కాంగ్రెస్ తమ పార్టీ అభ్యర్థుల మొదటి జాబితాను ప్రకటించిన విషయం తెలిసిందే.కాని ఇబ్రహీంపట్నం అభ్యర్థి ప్రకటనకు బ్రేక్ పడింది.అందుకు కారణం 2004 సీను రిపీట్ కానుందా.ఇబ్రహీంపట్నం సీటును కాంగ్రెస్ వదులుకోవాల్సి వస్తుందా.కామ్రేడ్లకే అప్పజెప్పాల్సి వస్తే కాంగ్రెస్,కామ్రేడ్ల మధ్య పోద్దు పొడిచేనా.కాంగ్రెస్ పార్టీ కామ్రేడ్లతో కలిసి పనిచేసేనా అనే చర్చలు జోరుగా సాగుతున్నాయి.రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని నియోజకవర్గాల్లో కామ్రేడ్లకు బలమైన ఓటింగ్ ఉంది.కామ్రేడ్లు కోరుతున్న సీట్లును వదులుకుంటే ఆయా స్థానాల్లో ఉన్న కొద్దిపాటైన ఓట్లు కలిసి వచ్చే అవకాశం ఉంది.ప్రస్తుతం కాంగ్రెస్ వామపక్షాల మధ్య కొనసాగుతున్న సీట్ల పంపకాలు సఫలీకృతం అవుతాయా..అన్న చర్చలు సాగుతున్నాయి.

2004 సీన్ : 2004లో అధికారంలో ఉన్న టిడిపిని ఓడించేందుకు కాంగ్రెస్,కామ్రేడ్లు కలిసి పనిచేశారు.ఆ ఎన్నికల్లో సీట్ల పంపకాలు సైతం ఇరుపార్టీలు అంగాకరించాయి.అప్పటికే ఇబ్రహీంపట్నంలో అధికారంలో ఉన్న కామ్రేడ్లు 2004పొత్తులో బాగంగా కామ్రేడ్లకు బలమైన స్థానంగా ఉన్న ఇబ్రహీంపట్నం స్థానాన్ని కాంగ్రెస్ వదులుకొని సిపిఎంకు అప్పగించింది.ఆ ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థి మస్కు నర్సింహ్మా విజయం సాధించారు.రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు.

ఇదే సీను 2023లో రిపీట్ కానుందా..?
కాంగ్రెస్ తమ పార్టీ అభ్యర్థుల మొదటి జాబితా అభ్యర్థులను ప్రకటించిన విషయం తెలిసిందే.కాని ఇబ్రహీంపట్నం అభ్యర్థికి బ్రేక్ పడింది.అందుకు వామపక్షాలకు కాంగ్రెస్ పార్టీ సీట్లు పంపకాలు జరగకపోవడమే కారణమన్నట్లు తెలుస్తుంది.రాష్ట్రంలో సిపిఎం రెండు సీట్లను ప్రధానంగా కోరుతుంది. భద్రాచలం,మిర్యాలగూడ సీట్లను కోరింది.అయితే కాంగ్రెస్ పార్టీ భద్రాచలంలో అభ్యర్థిని ప్రకటించింది.దీంతో సిపిఎంకు మరో బలమైన స్థానంగా పేరున్న ఇబ్రహీంపట్నం స్థానాన్ని అడుగుతున్నట్లు సమాచారం.ఈ తరుణంలోనే ఇరుపార్టీల మధ్య చర్చలు సాగుతున్నాయి.సిపిఎం శ్రేణులు సైతం ఇదే విషయాన్ని స్పష్టం చేస్తున్నారు.దాదాపు ఇబ్రహీంపట్నం సీటును సిపిఎంకు కేటాయించేందుకు కాంగ్రెస్ సైతం అంగీకరించనట్లు విశ్వసనీయ సమాచారం.

ఇబ్రహీంపట్నం భరిలో తమ్మినేని వీరభద్రం..
కాంగ్రెస్ వామపక్ష పార్టీల మధ్య పోత్తు దాదాపు ఖరారైన నేపథ్యంలో ప్రధానంగా పాలేరు,భద్రాచలం,మిర్యాలగూడ,మునుగోడ,కొత్తగూడం వంటి స్థానాలపై దృష్టి కేంద్రీకరిచారు.పాలేరు సిటును పోంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు టిక్కెట్ కావాలని కొరుతుండటంతో సిపిఎం అడిగేందుకు సాహసించడం లేదు. ఒక వేల పా లేరు స్థానాన్ని సిపిఎంకు కేటాయిస్తే ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పోటీ చేస్తారని పార్టీ వర్గాలు భావించాయి.కాని పాలేరును కాంగ్రెస్ ఇచ్చేందుకు సిద్ధంగా లేని కారణంగా సిపిఎం ఇబ్రహీంపట్నం స్థానంపై నజర్ పెట్టింది.ఒకవేల ఇబ్రహీంపట్నం స్థానాన్ని కేటాయిస్తే బలమైన నాయకుడు అవసరం.ఇబ్రహీంపట్నం కాంగ్రెస్‌లో బలమైన నాయకులున్నా ఒక్క స్థానంపై ముగ్గురు కొట్లాడటంతో పొత్తులో భాగంగా సిపిఎంకు కేటాయిస్తే గెలిచే అభ్యర్థిని దింపాల్సి ఉంటుంది. అయితే రాజకీయాల్లో సిపిఎం తనదైన పాత్ర పోషించాలనుకుంటే బలమైన నాయకున్ని బరిలో దింపాల్సి ఉంటుంది.ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం సైతం ఇబ్రహీంపట్నం బరిలో ఉంటాడని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.అందుకు కారణం లేకపోలేదు.గతంలో సామాజిక చైతన్య పాదయాత్రను సైతం ఇబ్రహీంపట్నం నుండే ప్రారంభించారు.పాదయాత్రకు తమ్మినేని వీరభద్రం నాయకత్వం వహించారు.తమ్మినేని వీరభద్రానికి ఇబ్రహీంపట్నంపై మంచి పట్టుందని చెప్పాలి.ఆయన పోటీ చేస్తే రాంగారెడ్డి జిల్లాలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పార్టీ క్యాడర్ ఇబ్రహీంపట్నంలోనే తిష్టవేసి ప్రచారాన్ని తమ భుజాలపై వేసుకునే అవకాశాలు ఉన్నాయి. అందకుకని తమ్మినేని వీరభద్రం పోటీ చేస్తారనే ప్రచారం ఆ పార్టీ వర్గాల్లో జోరుగా సాగుతున్నాయి.

ఇ.పట్నం కాంగ్రెస్ నాయకులు మద్దతు ఇస్తార...?
కాంగ్రెస్ సిపిఎం పోత్తులో భాగంగా ఇబ్రహీంపట్నం స్థానాన్ని సిపిఎంకు కేటాయిస్తే కాంగ్రెస్ నాయకులు మద్దతు ఇస్తార.2018 ఎన్నికల్లోనే.. చూసుకుంటే కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన మహాకూటమిలో భాగంగా ఇబ్రహీంపట్నం సీటును టిడిపికి కేటాయించింది.కాగా కాంగ్రెస్ పార్టీ నుండి సీటును కోరిన మల్‌రెడ్డి రంగారెడ్డి మహాకూటమికి మద్దతు తెలుపకుండా బిఎస్‌పి పార్టీనుండి బీఫాంను తెచ్చుకొని పోటిచేసారు. ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ శ్రేణులంత మల్‌రెడ్డి రంగారెడ్డికి సపోర్టు చేసారు.కాని ఆ ఎన్నికల్లో మల్‌రెడ్డి రంగారెడ్డితో పాటు మహాకుటమి నుండి టిడిపి అభ్యర్థి సైతం ఓటమి పాలయ్యారు.ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వామపక్షాల పోత్తులో ఇబ్రహీంపట్నం స్థానాన్ని సిపిఎంకు కేటాయిస్తే..కాంగ్రెస్ శ్రేణులు మద్దతు తెలుపుతారాలేద అని వేచిచూడాలి.

తెలంగాణ దేశానికే ఆదర్శం : మంత్రి సబితాఇంద్రారెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సబితాఇంద్రారెడ్డి

-ధూమ్ ధామ్‌గా ఆర్కేపురం డివిజన్ బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశం
-కోలాటాలు, బోనాలు, బతుకమ్మలతో మంత్రి సబితమ్మకు ఘన స్వాగతం

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదారాబాద్ అక్టోబర్ 17 ప్రభాతవార్త :
తెలంగాణ అభివృద్ధి చేసిన బీఆర్ఎస్‌కే ఓటు అడిగే హక్కు ఉందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆర్‌కెపురం డివిజన్ బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ప్రజలందరికి మంచి జరగాలంటే మరోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్‌ను గెలిపించాలని, వారి నాయకత్వమే శ్రీరామ రక్ష అని అన్నారు. గత జిహెచ్ఎంసి ఎన్నికల్లో కొంత వెనుకబడిన ఈ స్వల్ప కాలంలో ఆర్కేపురం డివిజన్‌లో బిఆర్ఎస్ ఆదరణ పెరిగిందన్నారు. ప్రతి నాయకులు, కార్యకర్తలు ఇంచార్జ్‌లుగా ఉండి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు ప్రచారం చేయాలన్నారు. గతంలో ఎల్‌బినగర్ ప్రాంతం ఎట్లుండెనో ఇప్పుడు ఎలా మారిందో చూడాలన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో మెడికల్ కళాశాల, కొత్తపేటలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి, పెద్ద ఎత్తున జూనియర్,డిగ్రీ కళాశాలల ఏర్పాటు, 20 బస్తీ దవాఖానాలు 14కోట్లతో కుల సంఘాలకు ఆత్మగౌరవ భవనాలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. బంజారాల పేరుమీదనున్న బంజారా హిల్స్‌లో వారికి బెడ్‌రూమ్‌లు కడితే అందులో 1500 డబుల్ బెడ్‌రూమ్‌లు సరూర్‌నగర్, ఆర్కేపురం డివిజన్‌లోని పేదలకు దక్కాయని,మరో 500 స్థానిక కోటా కింద వచ్చాయన్నారు.బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఒకవేయి రూపాయలకు మించి ఇవ్వటం లేదని, గుజరాత్‌లో 750 మాత్రమే ఇస్తున్నారని, మాతో పోటీ పడతారా, తెలంగాణ లాగా రాజ్‌నాథ్‌సింగ్ రాష్ట్రంలో ఇస్తారా అని మంత్రి ప్రశ్నించారు. ఎన్నికలు రాగానే తెలంగాణ మీద దండయాత్ర చేస్తున్నారని, గ్యాస్ ధర రూ.400 నుండి 1200 పెంచి, మహిళలకు వంటింటి కష్టాలు తెచ్చి మళ్ళి ఏ మొహం పెట్టుటొని వస్తున్నారని బిజెపి నాయకులను ప్రశ్నించారు. రూపాయలు 400కే గ్యాస్ సిలిండర్‌ను అందిస్తామని తెలిపారు మోడి ఏటా ఇస్తామన్న 2కోట్ల ఉద్యోగాలు ఎక్కడ అన్నారు. పేదల కోసం మరో లక్ష ఇల్లు నిర్మిస్తామన్నారు. స్వంత స్థలం ఉన్నవారికి గృహలక్ష్మి కింద రూ.3లక్షలు, ఇంటి స్థలాలు,పట్టాలు అందించనున్నట్లు తెలిపారు. అనంతరం గ్రంథాలయ సంస్థ చైర్మన్ మాట్లాడతూ... కార్యకర్తలు చెడును చెవుల్లో,మంచిని మైకుల్లో చెప్పుకోవాలన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపు మేరకు ప్రతి కార్యకర్త సైనికునిగా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ కార్యదర్శి అరవింద్ శర్మ,డివిజన్ పార్టీ అధ్యక్షులు నగేష్, మాజీ మార్కెట్ చైర్మన్ రాంనరసింహ్మాగౌడ్, సీనియర్ నాయకులు సాజీద్, కొండల్ రెడ్డి, సునితారెడ్డి, మీనా, పద్మరెడ్డి, శ్రీనివాస్, శేఖర్, శ్రీనివాస్ రెడ్డి, యుగేందర్‌శర్మ, వెంకటేష్, రమేష్, మాదవి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో 10 మంది సిఎం అభ్యర్థులు

-రాహుల్ బస్సు యాత్ర తర్వాత ఫైనల్ లిస్ట్ -ఏఐసీసీపై విశ్వాసం ఉంది : కేఎల్లార్

సీనియర్ నేతలతో కేఎల్లార్

ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :
కాంగ్రెస్ పార్టీలో 10 మంది సీఎం అభ్యర్థులు ఉన్నారని, ఏఐసీసీ నిర్ణయం మేరకే అంతా జరుగుతుందని మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి వ్యాఖ్యానించారు. రేవంత్‌రెడ్డి తనకు తానుగా సీఎం అవుతానని ప్రకటించుకోవడం రాజకీయ ఎత్తుగడ కావచ్చని, ప్రజల్లో అపోహలు రాకుండా చూడటమే కాకుండా అభ్యర్థుల్లో ఆత్మ విశ్వాసం నింపేందుకు ఇలాంటి ప్రకటన చేసి ఉంటారని అభిప్రాయపడ్డారు. మంగళవారం తాండూరులో ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రజలు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలనే బలమైన కాంక్షతో ఉన్నారని విశ్వాసం వ్యక్తం చేశారు. కేసీఆర్ మేనిఫెస్టోను ప్రజలు విశ్వసించడం లేదన్నారు. ప్రత్యేకించి యువత బీఆర్ఎస్‌పై విరక్తి చెంది ఉన్నారని తెలిపారు. ఉద్యోగాల భర్తీలో నిర్లక్ష్యం, నిరుద్యోగ భృతి చెల్లించకపోవడం వంటి కారణాల వల్ల యువత నిరుత్సాహంగా ఉన్నారని చెప్పారు. వారి తమ కుటుంబాలను ప్రభావితం చేసి కాంగ్రెస్‌కు ఓటు వేయిస్తారని అన్నారు. అన్ని సర్వేలూ కాంగ్రెస్‌కే అనుకూలంగా ఉన్నాయన్న విషయం బీఆర్ఎస్ అధినేతకూ తెలుసన్నారు. యువత దృష్టిలో కేసీఆర్ మోసగాడని వ్యాఖ్యానించారు. ఈసారి కచ్చితంగా 70 సీట్లకు పైగా విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ హయాంలోనే ఇందిరమ్మ ఇండ్లు నిర్మించామని, ప్రస్తుతం డబుల్ బెడ్ రూముల జాడ కనిపించడం లేదన్నారు. ప్రజల అభీష్టం మేరకు పనిచేసే సీఎంలలో వైఎస్ రాజశేఖరరెడ్డి అగ్రస్థానంలో నిలిచారని కొనియాడారు. ప్రజలు అలాంటి నేత కావాలని కోరుకుంటున్నారని కేఎల్లార్ అన్నారు. బీజేపీ, కేసీఆర్ కుమ్మక్కు అయిందునే 12 శాతం మైనార్టీ రిజర్వేషన్లు సాధ్యం కాలేదని విమర్శించారు. తనను రాజకీయంగా అణిచివేసేందుకు సీఎం కేసీఆర్ కుట్రలు పన్నుతున్నారని, బీఆర్ఎస్‌లోకి రాకుంటే తన వ్యాపారాలను దెబ్బ తీస్తామని పరోక్షంగా హెచ్చరికలు జారీ చేసినా భయపడటం లేదని ఆయన స్పష్టం చేశారు. అమ్ముడు పోయిన నేతలకు బుద్ధి చెప్పేందుకు ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో 14 అసెంబ్లీ స్థానాలను గెలిపిస్తామని కేఎల్లార్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్‌కు ద్రోహం చేసిన ఎమ్మెల్యేలను వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. టిక్కెట్ల కేటాయింపుపై ఏఐసీసీ నిర్ణయమే ఫైనల్ అన్నారు. ప్రస్తుతం తాండూరు టిక్కెట్ అంశం ఏఐసీసీ పరిధిలో ఉందని తెలిపారు. రాహుల్ బస్సు యాత్ర తర్వాత 21న ఫైనల్ లిస్ట్‌లో తన పేరు ఉంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు. సోనియా, రాహుల్, ప్రియాంక, మల్లికార్జున ఖర్గే నిర్ణయం తీసుకుంటారని కేఎల్లార్ వివరించారు. బీసీలకూ తగిన ప్రాధాన్యత ఉంటుందని, ఫైనల్ లిస్ట్‌లో హేమాహేమీల పేర్లు వస్తాయని తెలిపారు. సమావేశంలో సీనియర్ నేతలు ధారాసింగ్, పీ.జనార్ధన్‌రెడ్డి, నరేందర్ ఇందూరు, సర్ధార్‌ఖాన్, ఉత్తమ్‌చంద్, పీ.బస్వరాజ్, చెనిమిల్ల మల్లన్న, కోర్వార్ నగేష్, ఎం.ఏ.అలీమ్, బాతుల వెంకటేష్, శోభారాణ

కాంగ్రెస్ గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి

-కాంగ్రెస్ అభ్యర్థి వజ్రేశ్‌యాదవ్

కాంగ్రెస్ పార్టీ మండల సమావేశంలో పాల్గొని మాట్లాడుతున్న మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేశ్‌యాదవ్.

ఘట్‌కేసర్ రూరల్, అక్టోబర్ 17, ప్రభాతవార్త: మేడ్చల్‌లో కాంగ్రెస్ జెండా ఏగురవేయడానికి 40 రోజుల పాటు కార్యకర్తలు సైనికుల వలే కష్టించి పనిచేయాలని కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేశ్‌యాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మండలం కాచవాని సింగారంలోని ఆర్‌కేఎం ఫంక్షన్ హాలులో మంగళవారం మండల పార్టీ అధ్యక్షుడు కర్రె రాజేశ్ అధ్యక్షతన కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి వజ్రేశ్‌యాదవ్ మాట్లాడుతూ పార్టీ అభ్యర్థి గెలుపు కొరకు పార్టీ శ్రేణులు అహర్నిశలు పనిచేయాలని అన్నారు. ఈ అవకాశం మళ్లీ రాదని ఈ దఫా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి నాయకుడు, కార్యకర్త శక్తివంచన లేకుండా పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు కర్రె జంగమ్మ, పార్టీ మండల ఉపాధ్యక్షుడు కంచర్ల వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ బి. రామలింగం, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో భారీగా చేరికలు



బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు

కొడంగల్,అక్టోబర్ 17ప్రభాతవార్త

అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో కొడంగల్ నియోజకవర్గంలో కాంగ్రేస్ పార్టీ రోజురోజుకు పుంజుకుంటుంది. నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో బీఆర్ఎస్,బీజేపీ పార్టీల నుంచి కాంగ్రేస్ పార్టీలోకి చేరికల పరంపర కొనసాగుతుంది. మంగళవారం నియోజకవర్గంలోని కొడంగల్,దుద్యాల మండలాల పరిధిలోని ఆలేడ్,ఈర్లపల్లి తదితర గ్రామాల నుంచి సుమారు 100 మంది బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రేస్ పార్టీలో చేరారు.పార్టీలో చేరిన వారికి కాంగ్రేస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి కాంగ్రేస్ కండువాలతో పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతు నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రేస్ పార్టీతోనే సాధ్యమని,ఈ సారి ఎన్నికల్లో కొడంగల్ నియోజకవర్గంలో రేవంత్‌రెడ్డి భారీ మోజార్టీతో విజయధంకా మోగించడం ఖాయమని అన్నారు.కార్యక్రమంలో దుద్యాల మండల కాంగ్రేస్ పార్టీ అద్యక్షులు శేఖర్ ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ వార్డు సభ్యుడు

తెలంగాణ రథ సారథి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన ప్రభాకర్

నందిగామ అక్టోబర్17,ప్రభాతవార్త : నందిగామ మండలం అప్పరెడ్డిగూడ గ్రామానికి చెందిన అధికార బీఆర్ఎస్ పార్టీకి చెందిన 2వ వార్డు సభ్యుడు మంచిరాల ప్రభాకర్ మంగళవారం టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి,టిపిసిసి ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి కార్యకర్త పార్టీకి అండగా నిలవాలని ,జరగబోయే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని రేవంత్ రెడ్డి సూచించారు.

దుర్గామాతకు ప్రజాప్రతినిధుల ప్రత్యేక పూజలు

ఘట్‌కేసర్‌లోని గురుకుల్‌లో ఏర్పాటు చేసిన మండపంలో దుర్గామాతను దర్శించుకున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్, ఎంపిపి సుదర్శన్‌రెడ్డి

ఘట్‌కేసర్, అక్టోబర్ 17, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మున్సిపల్‌తో పాటు గ్రామాల్లో దసరా శ్రీదేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఘట్‌కేసర్‌లోని గురుకుల్ మైదానంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డిలు సందర్శించారు. ఈ సందర్భంగా వారు దుర్గామాతను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేయగా నిర్వహకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. దసరా ఉత్సవాలను కాలనీల్లో ప్రజలు అమ్మవారి భక్తి, శ్రద్ధలతో కొలిచి ప్రశాంతంగా జరుపుకోవాలని వారు సూచించారు. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా తొమ్మిదిరోజుల పాటు అమ్మవారిని వివిధ రూపాలలో అలంకరించి నిత్యం అర్చన, కుంకుమార్చన పూజలు చేస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ కడుపొల్ల మల్లేశ్, మాజీ ఎంపిటిసి చిల్కూరి గోపాల్‌రెడ్డి, నిర్వహకులు కొమ్మిడి విక్రాంత్‌రెడ్డి, శివప్రదీప్‌రెడ్డి, రాముయాదవ్, లోకేశ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికచింతన అలవర్చుకోవాలి

-జడ్పిటిసి పట్నం అవినాష్‌రెడ్డి

షాబాద్, అక్టోబర్ 17, ప్రభాతవార్త : ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికచింతన అలవర్చుకోవాలని జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి తెలిపారు. మంగళవారం దేవీ నవరాత్రులను పురస్కరించుకుని షాబాద్ మండలంలోని తాళ్లపల్లి దేవీనవరాత్రి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. దుర్గామాతకు జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు.



అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తున్న జడ్పీటీసీ

అధికారులు ఎన్నికల నిబంధనలకు లోబడి పని చేయాలి

-జిల్లా కలెక్టర్ భారతి హోళికేరి

రంగారెడ్డి జిల్లా ప్రతినిది హైదరాబాద్ అక్టోబర్ 17 ప్రభాతవార్త : అధికారులు ఎన్నికల నిబంధనలకు లోబడి పని చేయాలని జిల్లా కలెక్టర్ భారతి హోళికేరి అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా ఎన్నికల కార్యాలయాల భవన సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ భారతి హోళికేరి వివిధ బ్యాంకు అదికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చినందున జిల్లాలో ప్రజలు రూ.50వేలకు మించి నగదు తమ వెంట తీసుకువెళ్లరాదన్నారు. ఒకవేళ అత్యవసర పరిస్థితులలో తీసుకెళ్లాల్సి వస్తే తగిన ఆధారాలు కలిగి ఉండాలని తెలిపారు. అదికారులు ఎన్నికల నిబంధనలకు లోబడి పని చేయాలని సూచించారు. అనుమానస్పదంగా,ఆసాధారణంగా గత రెండు, మూడు నెలల నుంచి నగదు జమ, తీసుకోవడం లేని బ్యాంకు ఖాతాలో ఒక లక్ష రూపాయలు అంతకు మించి నగదు జమ చేయడం, తీసుకోవడం జరిగినట్లుయితే సంబందిత ఖాతా వివరాలు జిల్లా ఎన్నికల అదికారికి సమర్పించాలన్నారు. ఒక ఖాతాలో నగదు జమ చేసినా, నగదు తీసుకున్నా, అట్టి వివరాలను జిల్లా ఎన్నికల అధికారి అందించాలని, 1లక్ష రూపాయలు, అంతకు మించి నగదు తీసుకున్న, జమచేసిన రాజకీయ పార్టీల వివరాలు తెలియజేయాలన్నారు. సాధారణ ప్రజలు తమ బ్యాంకు ఖాతాలలో రూ.10లక్షలు, అంతకుమించి నగదు జమచేసిన, తీసుకున్న వివరాలను సంబందిత శాఖ నోడల్ అదికారులకు తెలియజేయాలన్నారు. ఎన్నికలలో పాల్గొనే అభ్యర్థులు తన ఎన్నికల వ్యయం కొరకు ప్రత్యేకంగా ఒక ఖాతా తెరువాలని తెలిపారు. అభ్యర్థి తన ఎన్నికల ఏజెంట్‌తో కలిసి ఖాతా తెరువాలన్నారు. అభ్యర్థి కుటుంబ సభ్యులతో కలిసి ఖాతా తెరువరాదని వెల్లడించారు. అభ్యర్థి తన ఎన్నికల వ్యయాన్ని చెక్ ద్వారా ఆర్.టి.జి.ఎస్ నెట్ ద్వారా బదిలీ చేసుకోవచ్చని, ఎన్నికల సమయంలో నగదు రూ.20వేలకు మించి అట్టి ఖాతా నుండి ఇవ్వరాదని, బ్యాంకు అదికారులు అభ్యర్థులకు కావాల్సిన సహాయాన్ని త్వరగా అందించాలని తెలిపారు. బ్యాంకులో నగదు ఒక ప్రదేశం నుండి ఇంకో ప్రదేశానికి తీసుకువెళ్లే సమయంలో తప్పని సరిగా సరైన డాక్యుమెంట్లు ఉండే విదంగా చూసుకోవాలన్నారు. నగదు తరలించే వారు గుర్తింపు కార్డులు కలిగి ఉండాలని, నగదు సరఫరా చేస్తే అవుట్ సోర్సింగ్ ఏజెన్సిస్, అవుట్ సోర్సింగ్ కంపెనీస్, బ్యాంకు సంబంధిత నగదు కాకుండా ఏ ఇతర వ్యక్తులు నగదు సరఫరా చేయరాదని తెలిపారు. ప్రజలు 50వేల రూపాయలకు మించి నగదును తమవెంట తీసుకెళ్లరాదని, ఒకవేళ అత్యవసరా పరిస్థితిలో తీసుకువెళితే సరైన దృవపత్రాలు కలిగి ఉండాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదికారి సంగీత, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్, జిల్లా ఎన్నికల అదికారులు, జిల్లాలోని వివిధ బ్యాంక్ల మేనేజర్లు, సంబందిత అధికారులు తదితరలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ భారతి హోళికేరి

తుర్కపల్లిలో తోటకూర వజ్రేశ్‌యాదవ్ పల్లె నిద్ర

శామీర్‌పేట, అక్టోబరు 17, ప్రభాతవార్త

తుర్కపల్లి గ్రామంలో టిపిసిసి ఉపాధ్యక్షులు, మేడ్చల్ కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేశ్‌యాదవ్ (జంగయ్యయాదవ్) పల్లె నిద్ర, ఇంటింటికి కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. శామీర్‌పేట మండలంలోని తుర్కపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల పాదయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. గడప గడపకు కాంగ్రెస్ నాయకుల పర్యటన కొనసాగింది. టిపిసిసి ఉపాధ్యక్షులు వజ్రేశ్‌యాదవ్ తుర్కపల్లిలో రాత్రి పల్లెనిద్ర చేశారు. మేడ్చల్ నియోజకవర్గ ఏ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జి.వేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో పలె నిద్ర కార్యక్రమం, ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగ టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ మాట్లాడుతూ తుర్కపల్లి గ్రామంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీ పట్ల మంచి ఆధరణ చూపారని అన్నారు. మేడ్చల్ ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిపించటానికి ఆసక్తితో ఎదురు చూస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ రూపొందించిన కాంగ్రెస్ గ్యారంటీ పథకాలపై ప్రజల్లో చర్చ జరుగుతుందని, పేదవాడికి న్యాయం చేసేది కాంగ్రెస్ పార్టీనే అని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ మరో సారి మోసం చేయటానికి ముందుకు వస్తుందని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని ఆయన విమర్శించారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, కాంగ్రెస్ సంక్షేమ గ్యారంటీ పథకాలను అమలు చేస్తుందని వజ్రేశ్‌యాదవ్ పేర్కొన్నారు. దళితబంధు, డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు బిఆర్ఎస్ పార్టీ వారికే అందాయని పలువురు మహిళలు ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత గ్యారంటీ పథకాలను అమలు చేస్తుందని వజ్రేశ్‌యాదవ్ అన్నారు. తుర్కపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తున్నందుకు ఎ బ్లాక్ అధ్యక్షులు జి.వేణుగోపాల్‌రెడ్డి దన్యవాదాలు తెలిపారు. తుర్కపల్లి గ్రామంలో ఉన్న సమస్యలను వజ్రేశ్‌యాదవ్ అడిగి తెలుసుకున్నారు. ఆ తరువాత ఆయనతో పాటు పలువురు నాయకులు స్థానికులతో కలిసి సామూహిక భోజనం చేశారు. ఈ పల్లె నిద్ర కార్యక్రమంలో శామీర్‌పేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్, మూడుచింతలపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు బి.నర్సింలుయాదవ్, గుండ్లపోచంపల్లి అధ్యక్షులు ఎస్.శ్రీనివాస్‌యాదవ్, మండల కోఆప్షన్ సభ్యులు ఎండి ముజీబ్, వైస్ఎంపిపి ఎం.శ్రీనివాస్‌రెడ్డి, జిల్లాకాంగ్రెస్ నాయకులు ఎం.మహేందర్‌యాదవ్, మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఊరడి వెంకటేశ, మండల నాయకులు బిక్షపతి, రాజయ్య, యాదగిరి, రాజు, పలువురు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తుర్కపల్లిలో పల్లె నిద్రలో భాగంగ పాల్గొని గడప,గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో పాదయాత్ర చేస్తున్న టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్,ఎ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జి.వేణుగోపాల్‌రెడ్డి, పలువురు కాంగ్రెస్ నాయకులు

రైతు రుణాలను ఒకే దఫాలో మాఫీ చేయాలి

-రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పాశ్యం పద్మ

శామీర్‌పేటలో జరిగిన రైతుసంఘం జిల్లా కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాశ్యం పద్మ

శామీర్‌పేట, అక్టోబరు 17, ప్రభాతవార్త

రైతు రుణాలను ఒకే దఫాలో మాఫీ చేయాలని, కౌలు రైతులను కూడ రుణ అర్హత కల్పించాలని తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం ప్రధాన కార్యదర్శి పాశ్యం పద్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం శామీర్‌పేట మండల కేంద్రంలో జిల్లా రైతుసంఘం కౌన్సిల్ సమావేశం నిమ్మల నర్సింహ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగ పాశ్యం పద్మ మాట్లాడుతూ రైతులకు హామీ ఇచ్చిన విధంగ రుణమాఫీని ఒకేసారి అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులకు ఇచ్చిన రుణాలను సింగిల్ దఫాలో అమలు చేయాలన్నారు. కౌలు రైతులకు కూడ రుణ అర్హత కార్డులు అందించి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందజేయాలన్నారు. 57సంవత్సరాలు నిండిన రైతులకు 10వేల రూపాయల ఫిన్షన్ ఇవ్వాలన్నారు. గీతకార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డిజి సాయిలుగౌడ్ మాట్లాడుతూ శామీర్‌పేట ప్రాంతంలో పేదలకు ఇచ్చిన భూములను, ఇంటి స్థలాలను ప్రభుత్వం ఆక్రమించిందని, భూపట్టాదారులు ఎదరు తిరిగితే పోలీసులు కేసులు పెట్టి ఇబ్బందులు పెడుతున్నారన్నారు. రైతుల పక్షాణ పోరాటాలకు కూడ సిద్దమన్నారు. జిల్లా రైతుసంఘం గౌరవాధ్యక్షులు దశరథ మాట్లాడుతూ రైతులపై తెచ్చిన నల్ల చట్టాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దొడ్డిదారిన అమలు చేస్తున్నాయని విమర్శించారు. రైతులకు మద్దతుగా రైతు సంఘం పోరాటాలు చేస్తుందన్నారు. ఈ సమావేశంలో వెంకట్‌రెడ్డి, కొమురయ్యలు,పలువురు నాయకులు పాల్గొన్నారు

..సంఘం నూతన కమిటీ ఏర్పాటు

జిల్లా రైతు సంఘం గౌరవాధ్యక్షులుగ ధశరథ, అధ్యక్షులుగా నిమ్మల నర్సింలు, ప్రధాన కార్యదర్శి సామల వెంకటరెడ్డి, ఉపాధ్యక్షులుగ సాయిలుగౌడ్, ఉప్పల కొమరయ్య, సహాయ కార్యదర్శిగ జంగయ్య, మాచర్ల, కనకయ్య, కోశాధికారిగ పి.చంద్రయ్య, కార్యవర్గసభ్యులుగ కౌసల్య, కాంతమ్మ, చైతన్య, దర్శన్, వెంకటేశలు ఎన్నికైనట్లు వారు పేర్కొన్నారు.

ఓఆర్ఆర్ టోల్‌ప్లాజా వద్ద రూ.1.50 లక్షలు స్వాధీనం

ఘట్‌కేసర్, అక్టోబర్ 17, ప్రభాతవార్త: పోలీసులు వాహనాలు తనిఖీ చేసి మంగళవారం ఓవ్యక్తి నుంచి రూ.1.50 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఘట్‌కేసర్ సమీపంలోని ఓఆర్ఆర్ టోల్‌ప్లాజా వద్ద పోచారం ఐటీసీ పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. ఈసందర్భంగా పెద్ద అంబర్‌పేట్‌కు చెందిన గోల్డ్‌షాప్‌లో పనిచేసే బెయపు ప్రవీణ్ (33) కారు (టిఎస్15ఎఫ్‌జె-2556)లో నగదు లక్షన్నర తీసుకువెళ్తుండగా పోలీసులు తనిఖీ చేయగా నగదును స్వాధీనం చేసుకున్నారు. ప్రవీణ్ డబ్బులకు సంబంధించిన ఏలాంటి ఆధారాలు చూపకపోవడంతో రూ.1.50 లక్షలు సీజ్ చేసినట్లు ఇన్‌స్పెక్టర్ వి.అశోక్‌రెడ్డి తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ గెలుపునకు పనిచేయాలి

చిన్నశంకరంపేట, అక్టోబర్ 17, ప్రభాతవార్త: రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని పట్టణ సర్పంచి రాజిరెడ్డి తెలిపారు. మంగళవారం చిన్నశంకరంపేటలో మాజీ సర్పంచి శ్రీమన్నారాయణరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో ప్రతి గ్రామానికి ప్రచారానికి కార్యకర్తలను నియమిస్తున్నట్లు వారు తెలిపారు.ప్రచార కమిటీ అధ్యక్షులుగా సాయిలును నియమిస్తున్నామని, ఆరు టీంలను ఏర్పాటు చేసి ప్రచారం చేయాలని నిర్ణయించినట్లు వారు తెలిపారు. నియోజకవర్గం అభ్యర్థి మైనంపల్లి రోహిత్‌రావును బారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపైన ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు గంగా నరేందర్, రంగారావు, సత్యనారాయణ, సుధాకర్, జీవన్ తదితరులున్నారు.

రాయవరంలో బూత్ కమిటీ నియామకం

కొండపాక, అక్టోబర్ 17, ప్రభాతవార్త : కుకునూరుపల్లి మండల పరిధిలోని రాయవరం గ్రామంలో సర్పంచ్ పావని కనకరాజు ఆధ్వర్యంలో మంగళవారం ఎన్నికల నూతన బూత్ కమిటీని ఎన్నుకున్నట్లు సర్పంచ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీని మరో సారి గెలిపించడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని సూచించారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రతి గడప గడపకు వెళ్లి తెలియజేయలన్నారు. అందరం కలిసి పార్టీ గెలుపు కోసం కృషిచేద్దా మని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుర్ర మహేందర్, వార్డు సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

కర్బన్ ఉద్గారాలను తగ్గించేందుకు కృషి

శామిర్‌పేట అక్టోబం17,ప్రభాతవార్త : లాజిస్టిక్స్ బ్రాండ్ మొవిన్ బెంగళూరులో తన మొదటి ,చివరి మైలు డెలివరీల కోసం రెండవ దశలో ఎలక్ట్రిక్ వెహికల్స్ ఈవిను అందుబాటులోకి తీసుకువచ్చింది.ఈ ఏడాది ప్రారంభంలో ఢిల్లీ ఎన్‌సిఆర్‌తో తొలి దశలో వాహనాలు అందుబాటులోకి తీసుకువచ్చింది.కర్బన్ ఉద్గారాలను తగ్గించేందుకు,దీర్ఘకాలిక స్థిరత్వ లక్ష్యాలకు అనుగుణంగా కంపెనీ తన ప్రణాళికలో భాగంగా చివరి నాటికి హైదరాబాద్ తదితర పట్టణాలలోఈవీలను అందుబాటులోకి తీసుకురానుందని వెల్లడించింది.

కేశవరంలో ఓ ఇంట్లో చోరీ

-పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితురాలు

శామీర్‌పేట, అక్టోబరు 17, ప్రభాతవార్త

కేశవరం గ్రామానికి చెందిన కంచుగంట్ల లక్ష్మి ఇంట్లో చోరీ జరిగినట్లు పోలీసులు పేర్కొన్నారు. మంగళవారం ఉదయం ఈ విషయంలో వెలుగులోకి వచ్చింది. శామీర్‌పేట పోలీసుల,బాధితుల కథనం ప్రకారం మూడుచింతలపల్లి మండలం కేశవరం గ్రామానికి చెందిన కంచుగంట్ల లక్ష్మి సోమవారం సాయంత్రం ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో కలిసి పటన్‌చెరువుకు వెళ్లినట్లు వివరించారు. తిరిగి మంగళవారం ఉదయం కేశవరం గ్రామానికి ఇంటికి వచ్చి చూసే సరికి మెయిన్‌డోర్‌కు తాళం లేదని, గొళ్లెం పెట్టి ఉన్నట్లు వివరించారు. ఇంటిలోపలికి వెళ్లి చూడగ బీరువాలో బట్టలు అన్ని చిందర వందరగ పడి ఉన్నట్లు తెలిపారు. బీరువాలో 10వేల రూపాయలు నగదు, వెండి కమ్మలు చిన్నవి కనిపించలేదన్నారు. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనం చేసి ఉంటా రని భావిస్తున్నట్లు పేర్కొన్నారు. బాధితురాలు కంచుగంట్ల లక్ష్మి శామీర్‌పేట పోలీసులను ఆశయించి ఫిర్యాదు చేయగ వెంటనే పోలీసులు రంగంలోకి దిగి విచారణ చేపట్టారు. శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

శాస్త్రీయ ఆవిష్కరణలకు ఏఐ అత్యంత కీలకం

ఘట్‌కేసర్, అక్టోబర్ 17, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో ఫార్మసీ విభాగం ఆధ్వర్యంలో ఫ్యాకల్టీ అభివృద్ధి కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ప్రొఫెసర్లు వెంకటరమణ, నాగరపు లింగయ్యలు ముఖ్యఅతిథులుగా విచ్చేసి మాట్లాడారు. ఎఫ్‌డిపీ కార్యక్రమాలు శాస్త్రవేత్తల, అధ్యాపకుల, పరిశోధ నా స్కాలర్లకు పరస్పర విజ్ఞాన మార్పిడికి మంచి వేదికగా ఉపయోగ పడుతుందని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సహకారంతో డ్రగ్ డిస్కవరీ రంగంలో వినూత్న ఆవిష్కరణలకు బీజం పడుతుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కన్వీనర్ వసుధభక్షి, కోకన్వీనర్ కృష్ణప్రసాద్, సునంద, ఫార్మకోలోజీ విభాగ అధ్యాపకులు సయ్యద్, నవీన్, ఫరానా, మౌనిక, రాముడు తదితరులు పాల్గొన్నారు.

ఏయూలో మేరిమాటిమేరాదేశ్ కార్యక్రమం

ఘట్‌కేసర్, అక్టోబర్ 17, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో మేరిమాటి మేరా దేశ్ కార్యక్రమం నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో మట్టి సేకరణ చేసి ర్యాలీ జరిపి ప్రతిజ్ఞ చేశారు. దేశంలోని అన్ని ప్రాంతాల నుంచి అమరవీరుల స్మారక స్తూపం కోసం మట్టిని సేకరించడం జరుగుతుందన్నారు. ఎన్ఎస్ఎస్ వాలీంటర్లు దేశభక్తిని తెలుసుతూ నినాదాలు చేస్తూ ఏయూలో ర్యాలీ నిర్వహించారు. ఏయూ డీన్ విజయ్‌కుమార్, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త చెన్నకేశ్ మల్లేశ, యూనిట్-1 అధికారి నవీన్, యూనిట్-3 అధికారి మధుకర్, యూనిట్-4 అధికారి కిరణ్‌కుమార్, వాలీంటర్లు పాల్గొన్నారు.

తుర్కపల్లి చెక్‌పోస్టు వద్ద వాహనాల తనిఖీలు

తుర్కపల్లి చెక్‌పోస్టు వద్ద వాహనాలను పోలీసులు తనిఖీ చేస్తున్న దృశ్యం

శామీర్‌పేట, అక్టోబరు 17, ప్రభాతవార్త

ఎన్నికల సందర్భంగ తుర్కపల్లి వద్ద జీనోమ్‌వ్యాలీ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద బొలోరో గూడ్సు వాహనాన్ని ఆపి పోలీసులు తనిఖీ చేయగా 8కిలోల బంగారుం,9కిలోల వెండి పట్టుబడినట్లు తుర్కపల్లి జీనోమ్‌వ్యాలీ పోలీస్ ఇన్స్పెక్టర్ రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల సందర్భంగ నిత్యం వాహనాలను పోలీసులు చెక్‌పోస్టు వద్ద తనిఖీలు చేపట్టారు. అయితే సోమవారం రాత్రి 11గంటల సమయంలో శామీర్‌పేట మండలంలోని తుర్కపల్లి జీనోమ్‌వ్యాలీ పిఎస్ చెక్‌పోస్టును ఏర్పాటు చేసి వాహనాల తనిఖీలను నిర్వహించారు. అయితే బొలోరో గూడ్సు వాహనంను ఆపి లోపల తనిఖీలు చేయగ బంగారం, ఆభరణాలు, వెండి నిల్వలు ఉన్నట్లు గుర్తించామన్నారు. వీటికి సంబంధించిన సరైన ఆధారాలు చూపించకపోవటంతో బంగారం, వెండి ఆభరణాలు పోలీసు వారు స్వాధీనం చేసుకుని వాటిని ఆదాయపు పన్నుశాఖ అధికారులకు అప్పగించినట్లు సిఐ రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. జీనోమ్‌వ్యాలీ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

గోల్కొండ కోటపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం : వీర్లపల్లి శంకర్

రేవ ంత్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరుతున్న నాయకులు

కొత్తూర్, అక్టోబర్ 17, ప్రభాతవార్త : రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం కొత్తూర్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ షాద్‌నగర్ అసెంబ్లీ అభ్యర్థి వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డి సమక్షంలో మాజీ సర్పంచ్ జండగూడం సుదర్శన్‌గౌడ్, ఇందూరి శ్రీనివాస్, మామిడి సిద్ధార్థ రెడ్డి వీరితో పాటు అనుచరులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. వీరిని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా అసెంబ్లీ అభ్యర్థి వీర్ల పల్లి శంకర్ మాట్లాడుతూ.... తనపై నమ్మకంతో పెద్ద ఎత్తున్న తరలివచ్చిన ఆయా గ్రా మాల సర్పంచ్‌లకు ఇతర సీనియర్ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణలో రాబోయేది కాంగ్రెస్ పార్టీయేనని జోశ్యం తెలిపారు. కాంగ్రెస్ హయంలోనే పేద లకు న

ప్రగతి పథంవైపు సర్పంచ్ అడుగులు

-బటర్‌పై రోడ్డుకు నీళ్లు పట్టిన వైనం

నందిగామలో సిమెంట్ రోడ్డుకు నీళ్లు పడుతున్న సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి

నందిగామ అక్టోబర్17,ప్రభాతవార్త :
మండల కేంద్రమైన నందిగామ గ్రామంలో ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ సహకారంతో నిర్మించిన బటర్ ప్లై రహదారిని మంగళవారం సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా రోడ్డు క్యూరింగ్ కోసం నిళ్లు పట్టారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంట వార్డుమెంబర్లు తుప్పుడు కృష్ణ,ఈశ్వర్ యాదవ్,బీఆర్ఎస్ నాయకులు శివ్వగల్ల రమేష్,తుప్పుడు శ్రీకాంత్,జాంగారి రాములు, శివ్వగల్ల రాజు,ఎర్రగారి రమేష్,బి.చెన్నయ్య,ఉమ్మెంతాల సంజీవ, తదితరులు ఉన్నారు.

ఖాళీ అవుతున్న కారు పార్టీ

-కాంగ్రెస్ స్వంత గూటికి చేరిన లక్ష్మణ్ నాయక్

మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన జెట్టావత్ లక్ష్మణ్ నాయక్

నందిగామ అక్టోబర్17,ప్రభాతవార్త :
నందిగామ మండలం తాటిగడ్డ తండా బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జెట్టావత్ లక్ష్మణ్ నాయక్ సోమవారం రాత్రి కాంగ్రెస్ పార్టీలో చేరారు.శంషాబాద్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి స్వగృహంలో జరిగిన ప్రత్యేక సమావేశానికి టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి విచ్చేశారు.యంగ్ డైనమిక్ లీడర్ రేవంత్ రెడ్డి సమక్షంలో పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అలాగే నందిగామ మాజీ సర్పంచ్ ఎం .నీలమ్మ పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని ,విద్యావంతుడు కష్టఇంచి పనిచేసే వీర్లపల్లి శంకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని అందుకు ప్రతి ఒక్కరూ దీవించాలని కోరారు.

కల్వకుర్తిలో గులాబీ జెండా ఎగరవేద్దాం

-మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్

తలకొండపల్లి అక్టోబర్18,ప్రభాతవార్త : కల్వకుర్తిలో గులాబీ జెండా ఎగరవేద్దామని మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ పేర్కొన్నారు.మంగళవారం తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామాలలో ఉప్పల వెంకటేష్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....కల్వకుర్తిలో గులాబీ జెండా ఎగరవేయాలని కెసిఆర్‌ను హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా గెలిపించాలని తలకొండపల్లి మండల ప్రజలకు పిలుపునిచ్చారు.మన పిల్లల బంగారు భవిష్యత్తు బాగుండాలంటే బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి జైపాల్ యాదవ్‌ను గెలిపించి కెసిఆర్‌కు బహుమతిగా ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్,మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు నర్సింహా, మండల పార్టీ ప్రెసిడెంట్ శంకర్ పార్టీ వర్కింగ్ చంద్రశేఖర్ రెడ్డి, మార్కెట్ డెరెక్టర్లు సర్పంచ్‌లు,మాజీ సర్పంచ్‌లు,మాజీ ఎంపిటిసిలు,నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

అన్నపూర్ణాదేవి అలంకారంలో దర్శనమిచ్చిన నందివనపర్తి జ్ఞానసరస్వతి మాత

కార్యక్రమంలో పాల్గొన్న భక్తజనం

యాచారం, అక్టోబర్ 17 ప్రభాతవార్త :
మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలోని జ్ఞానసరస్వతి దేవిని దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మూడవ రోజైన మంగళవారం అన్నపూర్ణాదేవి అలంకాలంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా సామూహిక లలితా సహస్రనామ పారాయణం, అన్నపూజ మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పరిసర ప్రాంతాలైన భాగ్యనగర్ నుండి సుమారు 316 మంది మాతృమూర్తులు పారాయణంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రముఖ సామాజిక, ఆధ్యాత్మికవేత్త భారతీయం సత్యవాణి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. వాగ్దేవి సంగీత బృందం, కెపిహెచ్ బి, భాగ్యనగర్‌ల వారిచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ సదా వెంకట్‌రెడ్డి, సేవా సమితి సభ్యులు రాఘవేందర్‌శర్మ, శివకుమార్, నిఖిల్, మూడెల్ల వెంకట్‌రెడ్డి, నరేడ్ల వెంకటరెడ్డి, కొండూరు అంజయ్య, మాతృ మండలి ముఖ్యులు రుద్రమ్మ, దీపిక, అనురాధ, ఉదయశ్రీ, మాతృమండలి సభ్యులు పాల్గొన్నారు.

వన్ గ్రామ్ గోల్డ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

-సర్పంచ్ కవిత శేఖర్‌గౌడ్

యాచారం, అక్టోబర్ 17 ప్రభాతవార్త
గ్రామీణ ప్రాంత వాసులంతా వన్ గ్రామ్ గోల్డ్ వస్తువులను సద్వినియోగం చేసుకోవాలని పాత మాల్ గ్రామపంచాయితీ సర్పంచ్ పడకంటి కవిత శేఖర్‌గౌడ్ పేర్కొన్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన వన్ గ్రామ్ గోల్డ్ దుకాణాన్ని ఆయన ప్రారంభించారు. దుకాణంలో అన్ని శుభకార్యాలకు ఉపయోగించే బంగారు గొలుసులు అందుబాటులో ఉండడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కొండాపురం శ్రీలత కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పాలమూరు-రంగారెడ్డి శంకుస్థాపనలకేనా?

-కల్వకుర్తి నియోజకవర్గానికి మోసం చేసిన బీఆర్ఎస్ అధిష్టానం

-తలకొండపల్లి కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం

-పాల్గొన్న చల్లా వంశీచందర్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణ రెడ్డి

తలకొండపల్లి అక్టోంబర్17,ప్రభాతవార్త :
తెలంగాణ రాష్ట్రంలోని కాళేశ్వరం ప్రాజెక్టును శంకుస్థాపనలకే పరిమితం చేశాడని ఎఐసిసి కార్యదర్శి సిడబ్ల్యూసి మెంబర్ చల్లా వంశీ చందర్ రెడ్డి,కల్వకుర్తి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణ రెడ్డిలు అన్నారు.మంగళవారం తలకొండపల్లి మండల పరిధిలోని దేవకి గార్డెన్‌లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకూరు ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా హాజరైన వంశీచంద్ రెడ్డి మాట్లాడుతూ....ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ఉత్తర తెలంగాణపై ఉన్న ప్రేమ దక్షిణ తెలంగాణపై లేదని కాలేశ్వరం ప్రాజెక్టును కేవలం మూడు సంవత్సరాలనే పూర్తి చేసి పాలమూరు -రంగారెడ్డి ప్రాజెక్టును కాగితాలకే పరిమితం చేశాడని దుయ్యబట్టారు.తలకొండపల్లిలో కాంగ్రెస్ కార్యకర్తలు బలంగా ఉన్నారని ఎన్ని వర్గాల మోసం చేసిన కెసిఆర్‌ను గద్దె దింపేందుకు కార్యకర్తలంతా కలిసికట్టుగా పని చేసే నారాయణ రెడ్డిని గెలిపించాలన్నారు.అంతకుముందు మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ,కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణ రెడ్డి మాట్లాడుతూ... ఇక్కడ గెలిచిన ఎమ్మెల్యే నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి పనులు చేయడం లేదని గతంలో 2018 కంటే ముందు ఉన్న అభివృద్ధి పనులే ఉన్నాయని ప్రతి

గ్రామంలో 50లక్షల రూపాయలతో సిసి రోడ్లు మంజూరు చేయించినట్లు ఆయన తెలిపారు.అదిష్టానం దగ్గర ఎమ్మెల్యే ఎలాంటి అభివృద్ధి తేవడం లేదని ఐదు సంవత్సరాల పనులు కాలయపనకే సరిపోయిందని ఆయన విమర్శించారు.కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు గతంలో 50 కిలోమీటర్ల వరకు తాను వేగవంతంగా పనులు పూర్తి చేయించానని ,మిగిలిపోయిన అర కిలోమీటర్ పనులు ఇప్పటివరకు పూర్తి చేయడం లేదని ఆయన విమర్శించారు.కెసిఆర్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసానికి గురిచేసిందని తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని కల్వకుర్తిలో గెలిపించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూలు జిల్లా వైస్ చైర్మన్ ఠాగూర్ బాలజీ సింగ్,పిసిసి సభ్యులు శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకూర్ ప్రభాకర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ,బికే నాయక్ మోహన్ రెడ్డి,భగవాన్ రెడ్డి,మండల ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి,సర్పంచ్‌లు వెంకట్రాం రెడ్డి,రమేష్ యాదవ్,శ్యామ్‌సుందర్ రెడ్డి,వరలక్ష్మీ, రాజేందర్ రెడ్డి,శ్రీశైలం,ఎంపిటిసిల సంఘం మండల అధ్యక్షుడు జోగు రమేష్, అంబాజీ,మాజీ ఎంపిపి లక్ష్మీదేవి,రఘురాములు,కానుగుల దశరథం, డెవిడ్, కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

పార్టీ గెలుపే లక్ష్యంగా అందరూ కలిసికట్టుగా పనిచేయాలి

- టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి.
- వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో షాద్‌నగర్ నియోజకవర్గం నుంచి భారీగా చేరికలు

షాద్‌నగర్, అక్టోంబర్ 17 (ప్రభాతవార్త) :
ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది షాద్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ దూకుడు పెంచుతుంది. గర్ వాపసీలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలను భారీగా కాంగ్రెస్ పార్టీలో ఐక్యం చేసుకుంటున్నారు. మంగళవారం షాద్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని రేవంత్‌రెడ్డి సమాక్షంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా షాద్‌నగర్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేసే విధంగా అందరు కలిసి కట్టుగా పనిచేయాలని ఆయన సూచించారు. అనంతరం వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ... పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడానికి తన వెంట నడవటానికి ఇంత పెద్ద ఎత్తున నాయకులు, సర్పంచులు, ఇతర సీనియర్ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో అందరం కలిసికట్టుగా పనిచేసి పార్టీని గెలిపించుకుందామని ఆయన కోరారు.

కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న నాయకులు

కాంగ్రెస్‌లో చేరిన వారు...
టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమాక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు కొత్తూరు సీనియర్ నాయకుడు సుదర్శన్‌గౌడ్, పెంజర్ల మామిడి సిద్దార్థరెడ్డి, లింగందన సర్పంచి ప్రతాప్, వేములనర్వ సర్పంచి మంజుల మల్లేష్, ఎదిర సర్పంచి బాల్‌రాజ్, కాసులబాద్ సర్పంచి గోపాల్, బీజాపూర్ సర్పంచు రాములు, కొందుర్గు సీనియర్ నాయకుడు కావలి యాదయ్య, రాంచంద్రపూర్ సర్పంచి జహంగీర్, వెంకిర్యాల సర్పంచి లింగంగౌడ్, చౌలపల్లి ఉప సర్పంచి శ్రీను, చించోడ్ మాజీ సర్పంచి సింగిల్ విండో చైర్మన్ అనంతం, కొత్తూరు ఎంపీటీసీ శ్రీను, అప్పరెడ్డి గూడ వార్డు సభ్యులు మంచిర్యాల ప్రభాకర్, చౌదరిగూడ మాజీ ఎంపీటీసీ బస్వ రాజ్‌గౌడ్, చౌదరిగూడ మాజీ వైస్ ఎంపీపీ బాబు, వార్డు సభ్యులు సాలెబోని రాములు, నందికంటి బాలయ్య, ప్రభాకర్, చంటి, తదితరులు ఉన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై బిఆర్ఎస్‌లో చేరిన చంద్రకాంత్

యాచారం, అక్టోబర్ 17 ప్రభాతవార్త
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు, ఇటీవల కెసిఆర్ ప్రకటించిన మేనిఫెస్టోకు ఆకర్షితులై మంగళవారం స్థానిక బిఆర్ఎస్ నాయకులు వర్త్యావత్ రాజునాయక్, ఉపసర్పంచ్ మూడెల్ల గోవర్ధన్‌రెడ్డి చేస్తున్న ప్రజాసేవకు ఆకర్షితులై ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షుడు యంజాల చంద్రకాంత్ ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి సమక్షంలో మాజీ సర్పంచ్ రాజునాయక్, మూడెల్ల గోవర్ధన్‌రెడ్డిల ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు యంజాల జంగయ్య, యంజాల వినోద్, మూలి రాకేష్, గడ్డం ప్రభాకర్, కొమ్ము ప్రవీణ్, కందికంటి చరణ్, మస్కు మహేందర్, మూలి పవన్, గుండ్రపల్లి అరుణ్, ముచ్చర్ల ఉదయ్, మూలి మనోహర్, అరుణ్, శివ, కాళ్ల చరణ్, మల్లేపల్లి రవి, కొమ్ము రమేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం చంద్రకాంత్ మాట్లాడుతూ కెసిఆర్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో బడుగు బలహీన వర్గాలకు, ముఖ్యంగా అసైన్డ్ రైతులకు

ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరుతున్న యంజాల చంద్రకాంత్

ఎంతో లాభం చేకూర్చే విధంగా ఉందని, ప్రతిపక్షాలు మేనిఫెస్టో చూసిన తరువాత అయోమయంలో పడ్డాయని, మూడవసారి రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమన్నారు. గ్రామంలో పార్టీని మరింత బలోపేతం చేయడమే తన ముందున్న లక్ష్యమన్నారు.

సంక్షేమ పథకాలను వివరిద్దాం...మళ్లీ బిఆర్ఎస్ పార్టీని గెలిపిద్దాం

మీర్ఖాన్‌పేట గ్రామంలో బిఆర్ఎస్ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతున్న నాయకులు

-కార్యకర్తల సమావేశాలలో నాయకుల దీమా

కందుకూరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త:
ప్రజలకు సమర్థవంతమైన పాలన అందిస్తున్న బిఆర్ఎస్ పార్టీని మళ్లి గెలిపించుకోవలసిన భాద్యత బిఆర్ఎస్ కార్యకర్తలపైన ఉన్నదని మహేశ్వరం మార్కెట్ కమిటీ చేర్మెన్ ఎస్ సురేందర్‌రెడ్డి, జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి, పిఎసిఎస్ చేర్మెన్ డి చంద్రశేఖర్‌లు పేర్కొన్నారు. ఎన్నికల సమాయత్త కార్యక్రమంలోబాగంగా మంగళవారం మండల పరిదిలోని మీర్ఖాన్‌పేట, దాసర్లపల్లి, పులిమామిడి, మాదాపురం గ్రామాలలో నిర్వహించిన సమావేశాలలో కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్య మంత్రి కేసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు గడపగడపకు చేరాయన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తు ధైర్యంగా ఒట్లడిగే హక్కు బిఆర్ఎస్ కార్యకర్తలకు ఉన్నదన్నారు. విపక్షాల మాటలు నమ్మితే ఈప్రాంతం మళ్లి అందకారంలోకి వెలుతుందని ప్రజలకు వివరించాలని సూచించారు. మళ్లీ తెలంగాణలో బిఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు బి జ్యోతి, పి బాలమని, వి అనిత, సాయిలు, ఎంపిటిసిలు కాకిరాములు, ఇందిరా దేవేందర్, మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు ఎస్ రాజశేకర్‌రెడ్డి, డైరెక్టర్‌లు చంద్రశేఖర్‌రెడ్డి, అనంద్, నాయకులు చిర్ర సియిలు,మీసాల మహేందర్‌రెడ్డి, పున్న బిక్షపతి, ప్రభాకర్‌రెడ్డి, లక్ష్మినర్సింహ్మరెడ్డి, పాండు, దీక్షిత్‌రెడ్డి, కార్తీక్, హన్మంత్ రెడ్డి గండునర్సింహ్మ, మేఘనాద్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి, అశోక్, క్రిష్ణరాంభూపాల్‌రెడ్డి, అంజయ్యగౌడ్, లచ్చానాయక్, సురేష్, పాండు అయా గ్రామల నాయకులు కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

వైఎస్సార్‌టీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా శీలం శ్రీను దరఖాస్తు

ఎమ్మెల్యే అభ్యర్థిత్వానికి ధరఖాస్తు చేసుకుంటున్న శీలం శ్రీను

షాద్‌నగర్, అక్టోంబర్ 17 (ప్రభాతవార్త) :
షాద్‌నగర్ నియోజకవర్గం వైఎస్సార్ టీపీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా షాద్‌నగర్ పట్టణానికి చెందిన శీలం శ్రీను మంగళవారం హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో ధరఖాస్తు చేసుకున్నారు. పార్టీ ముఖ్య నాయకులైన పిట్టా రాంరెడ్డి, ముస్తఫా, లింగారెడ్డిలకు తన ధరఖాస్తు ఫారాన్ని అందజేసి పార్టీ అభివృద్ధికి తను చేసిన సేవలను వివరించారు. పార్టీ అభ్యర్థిగా తనకు అవకాశం కల్పిస్తే నియోజకవర్గంలో ప్రతి ఇంటికి వైఎస్సార్ టీపీ పార్టి సిద్దాంతాలను తీసుకెళ్లి వివరించి గెలుపు కృషి చేస్తానని ఆయన వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నరేష్, ఆవ శివ, మహేష్, ప్రవీణ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే యాదయ్య హ్యాట్రిక్ సాధించాలని దుర్గామాతకు పూజలు

శంకర్‌పల్లి, అక్టోబర్ 17 ప్రభాతవార్త: చేవెళ్ల సిట్టింగ్ ఎమ్మెల్యే కాలె యాదయ్య హ్యాట్రిక్ విజయం సాధించాలని కోరుతూ శంకర్‌పల్లి మున్సిపల్ 1,9 వార్డులో ప్రతిష్టించిన దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శంకర్‌పల్లి మున్సిపల్ బిఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షుడు రఘునందన్ రెడ్డి, ఎస్‌టి సెల్ అధ్యక్షుడు రాజకుమార్, నాయకులు జంగం శేఖర్, కాలనీ వాసులు, బిఆర్ఎస్ నాయకులు దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేశారు.

దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేసిన శంకర్‌పల్లి మున్సిపల్ బిఆర్ఎస్ నాయకులు

రక్తదానం చేసిన మోకిల సర్పంచ్

మోకిలా గ్రామంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో రక్తదానం చేసిన మోకిలా సర్పంచ్ సుమిత్ర మోహన్‌రెడ్డి

శంకర్‌పల్లి, అక్టోబర్ 17 ప్రభాతవార్త: శంకర్‌పల్లి మండలంలోని మోకిలా గ్రామ పంచాయతీలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో మోకిలా సర్పంచ్ సుమిత్ర మోహన్‌రెడ్డి రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏసిపి లక్ష్మీనారాయణ, సిఐ నరేష్‌కుమార్, ఎస్ఐలు కృష్ణ, కోటేశ్వరరావు, చేవెళ్ల నియోజకవర్గం బిఆర్ఎస్ యూత్ ప్రధాన కార్యదర్శి కాంత్‌రెడ్డి, నాయకులు ప్రశాంత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

యువ నాయకుడు మురళీయాదవ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్‌లో చేరికలు

బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్న ఇతర పార్టీల నాయకులు.

షాద్‌నగర్, అక్టోంబర్ 17 (ప్రభాతవార్త) : ఫరూఖ్‌నగర్ మండలం చించోడ్ గ్రామం నుంచి వివిధ పార్టీలకు చెందిన నాయకులు బారీగా మంగళవారం షాద్‌నగర్ ఎమ్మెల్యే తనయుడు, యువ నాయకుడు మురళీధర్‌యాదవ్ యాదవ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్ సమాక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో సంతోష్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, జె.శంకర్, జె.రాములు, సోమ్లా, బాల్య, రాజు, రవి, చందర్, కిషన్, సద్దాం, నవాబ్, వెంకటేష్, రమేష్, బ్రహ్మాచారి, నర్సింహులు, హరి, గౌస్మియా, రహ్మత్, రామచంద్రయ్య, సంతోష్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

మాల్ చెక్‌పోస్టు వద్ద ముమ్మరంగా వాహనాల తనిఖీలు

వాహనాలను తనిఖీ చేస్తున్న సీఐ సైదయ్య, ఎస్ఐ సత్యనారాయణ, సిబ్బంది

యాచారం, అక్టోబర్ 17 ప్రభాతవార్త :
ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున హవాలా డబ్బు తరలింపును అరికట్టడానికి పకడ్బందీగా తనిఖీలు చేస్తున్నట్లు సీఐ సైదయ్య, ఎస్ఐ సత్యనారాయణలు తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని మాల్ చెక్‌పోస్టు వద్ద సీఐ సైదయ్య తన బృందంతో పకడ్బందీగా ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. ప్రతి ఒక్కరు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని, ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం నడుచుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్ యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బిజెపిలో చేరిన తక్కళ్లపల్లి యువత

బిజెపిలో చేరికల దృశ్యం

యాచారం, అక్టోబర్ 17 ప్రభాతవార్త
యాచారం మండల పరిధిలోని తక్కళ్లపల్లి గ్రామానికి చెందిన పలువురు యువత, నాయకులు మంగళవారం బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు, హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్, బిజెపి దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొప్పు భాషల సమక్షంలో బిజెపిలో చేరారు. గ్రామానికి చెందిన పలువురు యువకులు, నాయకులు బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి, ఉప సర్పంచ్ పగడాల శ్రీశైలం, బిజెవైఎం మండల కార్యదర్శి పడకంటి నితిన్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో పలువురు యువత పార్టీలో చేరగా ఈటెల రాజేందర్ వారికి కాషాయ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంటేకర్ రామ్‌కుమార్, కొండోజు నవీన్‌చారి, నర్సింహచారి, గడల సురేష్, కంబాలపల్లి కృష్ణయ్య, పడకంటి ప్రభాస్‌గౌడ్, పగడాల శివ, మల్కాపురం వెంకటేష్, గడల వెంకటేష్, కొంరెడ్డి ఈశ్వర్, శివచరణ్, గడల జశ్వంత్, సిద్దు, మహేష్, ప్రశాంత్‌నాయక్, కంబాలపల్లి రాహుల్, తలారి తరుణ్ తదితరులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బోసుపల్లి ప్రతాప్, గోలి జగదీశ్వర్, భీమనమోని కుమార్ యాదవ్, కాంటేకర్ మహేష్, నడికుడి కృష్ణ, రాజు, హరికిషన్ తదితరులు పాల్గొన్నారు.

అమలు కాని హామీలకు ప్రజలు మోసపోవద్దు

-మాజీ ఎంపిటిసి మోటె శ్రీశైలం

యాచారం, అక్టోబర్ 17 ప్రభాతవార్త
తెలంగాణ రాష్ట్రం ప్రకటించిన అమలు కాని మోసపూరిత హామీలను నమ్మి ప్రజలు మోసపోవద్దని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎంపిటిసి మోటే శ్రీశైలం ప్రజలకు సూచించారు. గత తొమ్మిది సంవత్సరాల నుండి నూతన రేషన్ కార్డులు ఇవ్వలేని ప్రభుత్వం సన్న బియ్యం పెడతామంటే ఎవరు నమ్ముతారన్నారు. అర్హులకు కొత్తగా పెన్షన్లు ఇవ్వలేని ప్రభుత్వం నేడు రూ. 5 వేలు పెన్షన్ ఇస్తానని ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తుందన్నారు. గ్రామాల్లో ఒక్క ఇళ్లు కూడా కట్టించలేని సీఎం కెసిఆర్ అందరికీ ఇళ్లు ఇస్తానంటే నమ్మే పరిస్థితి లేదన్నారు. నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతూ ఉద్యోగాల భర్తీ చేయకుండా, నిరుద్యోగ భృతి ఇవ్వకుండా, ఉద్యోగులకు పిఆర్‌సి, డిఎ ఇవ్వకుండా ఎన్నికలు రాగానే ఇచ్చే ఉచిత హామీలను నమ్మి ప్రజలు మోసపోవద్దని సూచించారు.

పేదల ఎజెండాతో ఇచ్చే హామీలు నట్టేటా ముంచడానికే

- బీఎస్పీ పార్టీ నాయకుడు దొడ్డి శ్రీనివాస్

షాద్‌నగర్, అక్టోంబర్ 17 (ప్రభాతవార్త) :
అధికార ప్రతిపక్ష పార్టీలు అయిన బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీలు పూర్తిగా ప్రజలను నట్టేటా ముంచడానికే వారి మెనిఫెస్టోలను తయారు చేస్తున్నారని బీఎస్పీ పార్టీ నాయకుడు దొడ్డి శ్రీనివాస్ ఆరోపించారు. ఈ మేరకు మంగళవారం ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ... రానున్న ఎన్నికల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సాధ్యం కాని హామీలను గుప్పిస్తూ మసీబుసిన మారేడు కాయలని, ఊసరవిల్లుల రంగులు మారుస్తున్నాయని ప్రజల్ని మోసం చేస్తున్నారని ఆయన అన్నారు. పేదల ఎజెండాతో వస్తూ అధికారం మాత్రం పెత్తందారుల చేతిల్లో ఉంటుందని ఆయన ఎద్దేవ చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న పార్టీలకు పట్టం కడితే సామాన్య ప్రజలు ఆగమైపోతారని ఆయన ప్రజలకు సూచించారు. బహుజనుల కోసం అహర్నిశలు కృషి చేసే బహుజన్ సమాజ్ పార్టీని ఆదరిస్తే ప్రజలకు సుపరిపాలన అందజేస్తామని ఆయన అన్నారు. ఆర్ఎస్పీ నాయకత్వంలో పేద ప్రజల అభివృద్ధి కోసం పాటుపడే పార్టీని అధికారంలోకి తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీ

అభివృద్ధి సంక్షేమమే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయి

కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న జడ్పిటీసి మధుకర్

మర్పల్లి అక్టోబర్ 17 ప్రభాతవార్త :
మర్పల్లి మండల కేంద్రలో మంగళవారం నాడు మండల బీఆర్ ఎస్ అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి అద్యక్షతన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జడ్పిటీసి మధు కర్ గ్రామకమిటి అద్యక్షులు గఫర్ మండల ఉపాద్యక్షులు మొహ న్‌రెడ్డి సర్పంచ్‌ల సంఘం అద్యక్షులు శ్రీనివాస్ మల్లేశం పార్టీ ప్రదాన కార్యదర్శి అశోక్ యువజన నాయకుడు మదు సీనియర్ నాయకులు ప్రభాకర్‌గుప్త రాచన్న పలువురు మాట్లాడుతూ... బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు గ్రామాల అభివృద్ధి నూతన మేనిఫెస్టో బీఆర్ఎస్ విజయానికి సోపానాలని వారు అన్నారు. మచ్చలేని మనిషి మెతుకు ఆనందని కోందరు అబండారాలు వేసి స్వార్థరాజకీయాల కోసం పార్టీలు మారిన తమ కోరిగేది ఏమీ లేదని వారు అన్నారు. ప్రజ లకు అందుబాటులో ఉంటు మీతో నేను కార్యక్రమాలు నిర్వహిం చి ప్రతి గ్రామం తిరిగి సమస్యలు తెలుసుకున్నా ఎకైక నాయకు డు ఆనందని వారు కొనియాడారు ఈసమావేశంలో పలువురు నాయకులు తమ అభిప్రాయాలను వెల్లడించారు సమావేశంలో పలు గ్రామాల సర్పంచ్‌లు ఎంపిటీసిలు గ్రామ కమిటి నాయ కులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరికలు

-కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి

బీఆర్ఎస్‌లో చేరిన యువకులకు పార్టీ కండువా కప్పుతున్న మంత్రి మల్లారెడ్డి

మేడ్చల్, అక్టోబర్ 17. ప్రభాతవార్త ః
సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఇతర పార్టీల నాయకులు బీఆర్ఎస్‌తో చేరుతున్నారని కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి తెలిపారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటికి చెందిన బిజెపి, కాంగ్రెస్ పార్టి యువకులు మంగళ వారం మున్సిపల్ పరిధిలో నిర్వహించే సీఎం సభా ప్రాంగణం లో మంత్రి మల్లారెడ్డి సమక్ష్యంలో బీఆర్ఎస్ చేరారు. వారికి కండువా కప్పి మంత్రి పార్టీలోకి అహ్వానించారు. ఈ సందర్భం గా మంత్రి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విదంగా తెలం గాణలో అభివృద్ధి జరిగిందని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలతో ప్రజలు లబ్ధి పొందారని, ఈ పథకాలకు ఆకర్శితులై ఇతర పార్టీ నాయకులు, యువ నాయకులు, యువత బీఆర్ఎస్ లో చేరుతున్నారని, ఇది పార్టీకి శుభ పరినామమని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ ప్రభాకర్,మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షుడు సంజీవగౌడ్, శ్రీనివాస్ రెడ్డి, సురేందర్ గౌడ్, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

కుల్కచర్లలో ఎన్నికల శంఖారావం పూరించిన ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి



సయావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి

కుల్కచర్ల అక్టొబర్17,ప్రభాతవార్త :
ప్రతిపక్షాల మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని పరిగి శాసన సబ్యుడు కొప్పుల మహేష్‌రెడ్డి అన్నారు.మంగళవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని విజయచంద్ర ఫంక్షన్‌హల్లో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేవంలో ఆయన ముఖ్య అతిథిగా విచ్చే సి మాట్లాడుతూ త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అఖండ మెజారిటీలతో బిఆర్ఎస్ పార్టి అభ్యర్థులు గెలబోతు న్నారని జోస్యం చెప్పారు..పేద ప్రజలకు,రైతులకు వివిధ వర్గాలకు దేశంలోనే ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత సిఎం కేసిఆర్‌దేనని తెలిపారు.దివంగత నేత హరీశ్వర్‌రెడ్డి వారసుడిగా రాజకీయాల్లోకి వచ్చి ప్రజలకు సేవలందించానని మరోక్కసారి ఆశీర్వదించాలని ఆయన కోరా రు.ఈ కార్యక్రమంలో ఎంపిపి సత్యమ్మ హరిశ్చందర్,జడ్‌పిటిసి రాందాస్ నాయక్,యువ నాయకుడు కొప్పుల అనిల్‌రెడ్డి,కుల్క చర్ల ,చౌడాపూర్ మండలాల అద్యక్షులు శేరి రాంరెడ్డి,సత్తినేని సుధాకర్‌రెడ్డి, రైతుబందు అద్యక్షుడు కేబి రాజు,మార్కెట్ కమిటి చైర్మన్ హరికృష్ణ,ఇరు మండలాలకు చెందిన బిఆర్ఎస్ ముఖ్య నాయకులు,వివిధ గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ సర్పంచు లు,గ్రామ అద్యక్షులు,ఎంపిటిసిలు కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతో బడుగు-బలహీన వర్గాల అభివృద్ధి

బొంరాస్‌పేట్,అక్టోబర్17,ప్రభాతవార్త ః
కాంగ్రెస్‌పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల కార్డు గురించి బొంరాస్‌పేట్,దుద్యాల్ మండలాల పరిధిలోని చౌదర్‌పల్లి, బురాన్‌పూర్,మెట్లకుంట,కోత్తూర్,ఏర్పుమళ్ళ,బొంరాస్‌పేట్,నాగి౦ డ్డిపల్లి తదితర గ్రామాలలో కాంగ్రేస్‌పార్టీ నాయకులు ,కార్యక ర్తలు ఇంటింటికి తిరుగుతూ ఆరు గ్యారంటీల కార్డు గురించి ప్రజలకు వివరించడం జరిగింది.కాంగ్రేస్‌పార్టీ కొడంగల్ నియోజ కవర్గ ఎమ్మేల్యే అభ్యర్థి టీపిసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డికి హస్తం గుర్తుకు ఓటువేసి గెలిపించాలని వారు కోరారు.కాంగ్రేస్ అధికా రంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు హమీఇచ్చిన ఆరు గ్యారంటీల ను అమలు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో తాలుక బ్లాకు అధ్యక్షులు అధ్యక్షులు జయకృష్ణ,మాజీ మార్కెట్ కమిటీ అధ్య క్షులు వెంకట్‌రాములుగౌడ్,అంజిల్‌రెడ్డి,రాజేష్‌రెడ్డి,మాజీ ఎంపి టీసి నరసింహనాయుడు,మాజీ సర్పంచ్ బందెయ్య,ఎచ్ఎం బాబు,రామయ్య,సుభాన్,వెంకటయ్య,అంజయ్య,శ్రీనివాస్,పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రేస్‌పార్టీ నాయకులు

పండుగకు ఊరెళ్తున్నారా..తస్మాత్ జాగ్రత్త : సీఐ టంగుటూరు శ్రీను

వికారాబాద్,అక్టోబర్ 17, ప్రభాతవార్త:
దసరా పండుగ వచ్చేస్తుందంటే అందరి ఇండ్లల్లో ఆనందం వెల్లువిరుస్తుంది. ఇంటినిండా బంధువులతో ఆనందంగా గడపాలని సొంత ఊరికి బయల్దేరేందుకు సిద్ధమవుతూన్నరా..అయితే...తస్మాత్ జాగ్రత్త..! అంటున్నారు పట్టణ సీఐ టంగుటూరు శ్రీను. దసరా పండుగకు ఊరెళ్లే వారు తగు జాగ్రత్తలు తీసుకోవాల ని కోరుతూ..సీఐ శ్రీను ప్రభాతవార్త ప్రతినిధి ద్వారా పలు సూచనలు, సలహాలు చేశారు. సొంత ఊరికి వెళ్లాల్సి వస్తే మీ విలువైన బంగారు, వెండి, ఆభర ణాలు, డబ్బులు, బ్యాంక్ లాకర్ల లో భద్రపర్చుకో వాలని సూచించారు. ఇంట్లోనే రహస్య ప్రదేశంలో దాచుకోవాలని అన్నారు. సెలవు రోజుల్లో బయటకు వెళ్తున్నప్పుడు సెక్యూరిటి అలారం, మోషన్ సెన్సర్ ను ఏర్పాటు చేసుకోవడం మంచిదని తెలిపారు. ఇం టికి సెంట్రల్ లాక్ సిస్టమ్ గల తాళము అమర్చుకో వాలని సూచించారు. తాళము వేసి ఊరికి వెళ్లవల్సి వస్తే..మీ దగ్గరలోని స్థానిక పోలీసు స్టేషన్ లో సమా చారము ఇవ్వాలని, కాలనీలో ఎవరైనా అ ుమానాస్ప ద వ్యక్తులు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసు స్టేషన్ కు సమాచారం అందించి, డయల్ 100 కు ఫోన్ చేయాలని సూచించారు. వాహనాలను ఇంటి ఆవరణ లోనే పార్కు చేసుకోవాలని, ద్విచక్ర వాహనాలకు తప్పనిసరిగా తాళాలు వేసి, వీలైతే చక్రాలకు చైన్స్ తో చేయడం మంచిదని పేర్కొన్నారు. నమ్మకమైన వాచ్‌మెన్‌లను సెక్యూరిటి గార్డులుగా నియమించుకో వాలని, ఇంట్లో అమర్చిన సీసీ కెమెరాలను ఆన్ లైన్ లో ఎప్పటికప్పుడు చూసుకుంటూ ఉండాలని తెలిపా రు. ఇంట్లో లేనప్పుడు ఇంటి ముందు చెత్త చెదారం, పాలప్యాకెట్లు జమ కానివ్వకుండా చూడాలని, వాటిని సైతం గమనించి నేరస్తులు దొంగతనాలకు పాల్పడు తారని పేర్కొన్నారు. మెయిన్ డోర్ కి తాళం కప్ప వేసినప్పటికి అవి కనిపించకుండా కర్టెన్స్ తో కవర్ చేయాలన్నారు. బయటకు వెళ్ళేటప్పుడు ఇంటి లోప ల, బయట కొన్ని లైట్లు వేసివుంటే మంచిదని తెలిపా రు. ఇంటి దగ్గర మీకు నమ్మకమైన ఇరుగు పొరుగు వాళ్ళకు మీరు ఇంట్లో లేని సమయంలో మీ ఇంటిని గమనిస్తు ఉండమని చెప్పాలని పేర్కొన్నారు. ఇంటికి వచ్చి, వెళ్ళే దారులు..ఇంటిలోపల సీసీ కెమెరాలు అమర్చుకొని, కనపడకుండా ఇంటి లోపల రహస్య ప్రదేశంలో ఉంచాలని తెలిపారు. అల్మరా, కప్ బోర్డ్స్ కు సంబంధించిన తాళాలు కామన్ ఏరియా అయిన చెప్పుల స్టాండ్, పరుపులు, దిండ్ల క్రింద, అల్మరా పైన, డ్రెస్సింగ్ టేబుల్ లో, కప్ బొర్డ్స్ లో ఉంచ కుండా ఇంట్లోనే రహస్య ప్రదేశం లో ఉంచాలని తెలి పారు. బంగారు ఆభరణాలు వేసుకొని ఫంక్షన్ లకు.. గుడికి వెళ్ళేటప్పుడు తగు జాగ్రతలు తీసుకోవాలని పేర్కొన్నారు. సోషల్ మిడియాలో బయటికి వెళ్ళే విషయాన్ని ఇతరులకు షేర్ చేయడము మంచిది కాదని తెలిపారు.

కాలనీల్లో దొంగతనాల నివారణకు స్వచ్ఛందంగా కమిటీలను నిర్వహించుకోవాలని సూ చించారు. ఈ కమిటీ సభ్యులు ఎప్పటికప్పుడు పోలీ సులకు అందుబాటులో ఉంటూ అనుమానాస్పద, కొత్త వ్యక్తుల కదలికలపై 100 డయల్, వికారాబాద్ పోలీసు వాట్సాప్ నెంబర్ 8712670030కు స మాచారం ఇవ్వాలని సూచించారు.

దేశం అబ్బుర పడేలా సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి

పెద్దేముల్, అక్టోబరు 17, ప్రభాతవార్త:
బిఆర్ఎస్ పార్టీ విడుదల చేసిన మెనిపెస్టోలో దేశము అబ్బుర పడేలా సంక్షేమ పథకాలు ఉన్నాయని తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి అన్నారు. మండల బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షుడు కోహీర్ శ్రీనివాస్ అధ్వర్యంలో మంగళవారం మండలం లోని గొట్లపల్లి శివారులో నిర్వహించిన పెద్దేముల్, కోటపల్లి మండలాల ఎన్నికల శంఖరావంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి కుటుంబం సంతోషంగా ఉండెందుకు సిఎం కేసిఆర్ నూతనంగా మెనిపెస్టో విడుదల చేసి ప్రజల మనసును గెలిచారని అన్నా రు. నూతన మెనిపెస్టోలో ఆసరా పించన్లు రూ. 2 వేల నుంచి రూ. 5 వేలు, వికలాంగులకు రూ. 4 వేల నుంచి 6 వేలు, తెలుపు రేషన్ కార్డు కలిగిన వారికి కేసిఆర్ భీమా రూ.5 లక్షల నుంచి 15 లక్షలు, గ్యాస్ సిలిండర్ రూ. 400, అసైన్డ్ భూముల క్రమబద్ధికరణ చేయనున్నట్లు తెలిపారు. కోటపల్లి ప్రాజెక్టు అధు నికరణకు రూ. 70 కోట్ల ప్రతిపాదనలను ప్రభుత్వం ఆమోదించినట్లు చెప్పారు. రైతు లేనిదే రాజ్యము లేదని, అందుకు రైతు సంక్షేమం కోసం కేసిఆర్ ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని గుర్తుచేశారు. సంక్షేమం, అభివృద్ధి అంటెనే బిఆర్ఎస్ అని, కేసిఆర్ హాట్రిక్ సిఎం కావడం ఖాయం పక్కా అని ధీమా వ్యక్తంచేశారు. రాబోయే ఎన్నికలలో బిఆర్ఎస్ ఘన విజయం సాధించి రికార్డు నెలకొల్పుతుందని అన్నారు. కార్యకర్తలు కలిసి కట్టుగా కృషిచేసి తనను మరోసారి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి

ఎమ్మెల్యేగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కరణం పురుషోత్తంరావు, శ్రీశైల్‌రెడ్డి, డిఎల్‌డిఏ చైర్మెన్ పి,నారాయన్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మెన్ రాజుగౌడ్, యంపిపి టి,అనురాధరమేష్, యంపిటిసిల ఫో రం రాష్ట్ర ఉపాధ్యాక్షులు వెంకటేష్‌చారీ, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి, యంపిటిసిల ఫోరం అధ్యక్షుడు ధన్‌సింగ్, వర్కింగ్ ప్రెసిడెంట్ డివై నర్సిములు, ఎప్ఎస్‌సిఎస్ చైర్మెన్ ద్యావరి విష్ణువర్ధన్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, యంపిటిసిలు, నాయకులు కొమ్ము గోపాల్‌రెడ్డి, రుద్రారం గోపా ల్‌రెడ్డి, రుర్మాపూర్ రమేష్, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో నోడల్ అధికారులు బాధ్యతగా విధులు నిర్వర్తించాలి

నోడల్ అధికారుల సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

-జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

కొడంగల్,అక్టోబర్ 17ప్రభాతవార్త
రానున్న ఎన్నికల్లో నోడల్ అధికారులు బాధ్యతగా విధులు నిర్వర్తించాలని జిల్లా అదనపు కలెక్టర్,కొడంగల్ అసెంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి లింగ్యానాయక్ సూచించారు.మంగళవారం కొడంగల్ తహశీల్దార్ కార్యాలయంలో కొడంగల్ నియోజకవర్గంలోని నోడల్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఎన్నికల్లో నోడల్ అధికారుల విధులు, బాధ్యతలు తదితర అంశాలపై వివరించారు.ఎన్నికలకు సంభందించిన అన్ని విష యాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు.అంతకుముందు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్నికల ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి ఎన్నికల్లో నిర్వహించాల్సిన బాధ్యతలపై పలు సూచన లు,సలహాలు అందించారు.అలాగే పెక్టోరియల్ అధికారులతో సమావేశం నిర్వహిం చారు.సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని కొడంగల్, కోస్గీ, మద్దూర్, దౌల్తాబాద్,దుద్యాల,బొంరాస్‌పేట్,గుండుమాల్,కొత్తపల్లి మండలాల తహశీ ల్దార్‌లు బి.విజయ్‌కుమార్ ,వెంకటేష్,సి.విజయ్‌కుమార్, ఆనంద్‌కుమార్, ఆర్ఐ లు,రెవెన్యూ సిబ్బంది,నోడల్ అధికారులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళిని తప్పక పాటించాలి : డీఎస్పీ నర్సిములు

బంట్వారం,అక్టోబర్ 17, ప్రభాతవార్త:
ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరు తప్పక పాటించాలని వికారాబాద్ డీఎస్పీ నర్సిములు తెలిపారు. మంగళవారం బంట్వారం పోలీస్ స్టేషన్లో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో శాంతి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, త్వరలో జరగ ఎన్న సార్వత్రిక ఎన్నికల్లో ఎన్నికల కమిషన్ సూచించిన మార్గదర్శకాలను పాటించాలని చెప్పారు. ఎన్నికల ప్రచారాలు, సభలు సమావేశాలకు అనుమతులు తప్పక తీసుకోవాలని పేర్కొన్నారు. అందుకు సువిధ, సి-విజిల్ యాప్ లను ఉపయోగించి నిర్ణీత సమయంలో గా అనుమతులు తీసుకో వాలని తెలిపారు. గ్రామాల్లో ఏ రాజకీయ పార్టీ నాయకులైన విద్వేషపూరితమైన వాతావరణాన్ని సృష్టించరాదని అన్నారు. ఎన్నికల ప్రచారంలో ఆయా రాజకీయ పార్టీల వారు తమ ఎజెండాలను ప్రచారం చేసుకోవాలి తప్ప, ఒకరిపై మరొకరు విమర్శలు చేసుకోవడం సరికాదన్నారు. గ్రామాల్లో అల్లర్లు సృష్టించే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఎన్నికల కోడ్ నేపథ్యం లో రూ.50వేల రూపాయల పైబడి నగదు, బంగారం ఆభరణాలు తదితర వాటి ని తీసుకపోవడం, దగ్గర ఉంచుకోవడం చట్ట ప్రకారం నేరమవుతుందన్నారు. ఒకవేళ అధిక డబ్బులు ఉన్నట్లయితే వాటికి సంబంధించిన పత్రాలు ఉంచుకో

శాంతి సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ నర్సిములు

వాలని సూచించారు. లేని పక్షంలో వాటిని సీజ్ చేయడం జరుగుతుందని తెలిపా రు. ఈ కార్యక్రమంలో ధారూరు సిఐ రామకృష్ణ, ఎస్సై ఆనంద్‌కుమార్, వివిధ రాజకీయ పార్టీ నాయకులు ప్రభాకర్, వెంకటేశం, శ్రీకాంత్ రెడ్డి, ప్రవీణ్, వెంకట య్య, నరసింహారెడ్డి, ఎల్లయ్య, నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలి

-జిల్లా కలెక్టర్ భారతి హోళికేరి

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదారాబాద్ అక్టోబర్ 17 ప్రభాతవార్త :
పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని, ఏవైన వసతుల కొరత ఉంటే నివేధికలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ భారతి హోళికేరి అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో రాను న్న అసెంబ్లీ ఎన్నికలకు జిల్లాలోని నియోజకవర్గాల పోలింగ్ కేంద్రాలలో కనీస మౌళిక వసతుల కల్పనపై సెక్టోరల్ అదికారులతో సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...జిల్లాలోని పోలింగ్ కేంద్రాలలో ఓట ర్లకు, భద్రతా సిబ్బందికి, ఉద్యోగులకు అవసరమైన త్రాగునీరు, విద్యుత్ సరఫ రా, ర్యాంపులు, ఫర్నీచర్, టాయిలెట్స్ వసతులను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. పట్టణ కేంద్రాలలో మునిసిపల్ అదికారులు అవసరమైన వసతులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.ఏ పోలింగ్ కేంద్రం వద్ద ఏమేమి వస తులకు అస్కారం ఉందో నివేధికలు సమర్పించాలని అన్నారు. ర్యాంపుల విష యంలో ఎన్నికల కమిషన్ వారి ఆదేశాల ప్రకారం ర్యాంపులు నిర్మించాలని, పంచాయతీ ఇంజనీరింగ్ వారు వాటి ఏర్పాటుపై చర్యలు తీసుకోవాలని తెలిపా రు. ఈ సమావేశంలో జిల్లా విధ్యాశాఖ అదికారి సుశీందర్‌రావు, ఆర్టీఓలు, సెక్టోర ల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ భారతి హోళికేరి

సమావేశంలో పాల్గొన్న సెక్టోరల్ అధికారులు

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 6 గ్యారెంటీలు అమలు

రుద్రారంలో ఇంటింటి ప్రచారంలో కాంగ్రేస్ నాయకులు

కొడంగల్,అక్టోబర్ 17ప్రభాతవార్త : కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి రాగానే 6 గ్యారెంటీలను అమలు చేయడం ఖాయమని కాంగ్రేస్ వర్కింగ్ ప్రసిడెంట్ అనంద్‌రెడ్డి,నాయకులు అంబ య్యగౌడ్‌లు అన్నారు.మంగళవారం మండల పరిధిలోని రుద్రారం గ్రామంలో 6 గ్యారెం టీల కార్డులను ప్రజలకు అందిస్తు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కాంగ్రేస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారెంటీల్లో ప్రధానంగా మహిళలు రూ. 500లకే గ్యాస్ సిలెండర్ పంపిణీ,మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రైతులకు పంటసాగు పెట్టుబడి సహాయంగా రూ.15వేలు,విద్యా వికాసం తదితర పథకా లను అమలు చేయడం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

బిజెపిలో చేరిన దత్తాయపల్లి గ్రామస్థులు

షాద్‌నగర్, అక్టోంబర్ 17 (ప్రభాతవార్త) : రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం దత్తాయపల్లి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం బీజేపీ పార్టీ సీనియర్ నాయకుడు పాలమూ రు విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ పార్టీలో చేరారు. ఈ సందర్భం గా ఆయన పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వా నించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పార్టీలో అందరు సమా నమేనని పార్టీ అభివృద్ధికి కృషి చేసేవారికి సముచిత స్థానాలు దక్కుతా యని ఆయన అన్నారు. అందరు కలిసి పనిచేస్తేనే పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. పార్టీలో చేరిన వారిలో ప్రవీణ్‌గౌడ్, సురేష్‌గౌడ్, శ్రీను, శ్రీకాంత్, శ్రీను, లింగం, నరేష్ తదితరులు ఉన్నారు.

పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీలో చేరుతున్న నాయకులు.

గిరిజన సమస్యలను పరిష్కరించే పార్టీలకు ఏఐటిఎఫ్ మద్దతు

-రాష్ట్ర అధ్యక్షులు రాఘవన్ నాయక్

మాట్లాడుతున్న రాఘవన్ నాయక్

పెద్దేముల్, అక్టోబరు 17, ప్రభాతవార్త:
గిరిజన సమస్యలను పరిష్కరించే పార్టీలకే ఏఐటిఎఫ్ సంపూర్ణ మద్దతు ఉంటుం దని రాష్ట్ర అధ్యక్షులు రాఘవన్ నాయక్ అన్నారు. మంగళవారం వికారాబాద్‌లో నిర్వహించిన ఏఐటిఎఫ్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు రాథోడ్ రాఘవన్ నాయక్, ఉపాధ్యాక్షులు రాథోడ్ ఆనంద్ నాయక్ మాట్లాడుతూ రాజకీయ పార్టీలు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలలో గిరిజనులకు ఎటువంటి హమీ ఇవ్వలేదని అన్నారు. గిరిజనులను కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలకు వాడుకుంటు వారి సంక్షేమాన్ని విస్మరించా యని ఆరోపించారు. గిరిజనులకు రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి సంక్షేమ పరంగా ప్రాదాన్యాత కల్పించిన పార్టీలకే తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సురేష్ నాయక్, ధరంసింగ్ నాయక్, కాశీనాథ్, రాంజీ రాథోడ్, జిల్లా నాయకులు గోవింద్ నాయక్, దశరత్ తదితరులు పాల్గొన్నారు.

రామకృష్ణ సేవా సమితి నూతన కమిటీ ఎన్నిక

రామకృష్ణ సేవా సమితి నూతన కమిటీ సభ్యులు

కొడంగల్,అక్టోబర్ 17ప్రభాతవార్త
రామకృష్ణ సేవా సమితి కొడంగల్ మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మంగళవారం స్థానిక రాఘవేంధ్ర ఫంక్షన్‌హాల్‌లో రామకృష్ణ సేవా సమితి తాండూర్ శాఖ అధ్వర్యంలో కొడంగల్ మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ రవీంధ్రయాదవ్,ముఖ్య సలహాదారులు గా కె.రాంరెడ్డి,అధ్యక్షులుగా బాకారం చంద్రశేఖర్,ఉపాధ్యక్షులుగా గోపాల్,ప్రధాన కార్యదర్శిగా అనంద్‌కుమార్,కోషాధికారిగా రమేష్,కార్యదర్శులుగా కానుకుర్తి నర్సి రెడ్డి,మణికంత,నరేష్‌లను ఎన్నుకున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో రవీందర్‌గౌడ్, వెంకట్,మోహన్‌రెడ్డి,శ్రీనివాస్‌రెడ్డి,బస్వరాజ్,బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారిని దర్శించుకున్న కౌన్సిలర్ దంపతులు

కొడంగల్ రూరల్,అక్టోబర్17,ప్రభాతవార్త ః కలియుగ ప్రత్యేక్షదైవం తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామీ వారిని కొడంగల్ మార్కెట్ కమిటీ వైస్‌చైర్‌పర్సన్ వాణిశ్రీ,మున్సిపాల్ కౌన్సిలర్ మధుసూదన్ దంపతులు కుటుంబ సమేతంగా మంగళవారం శ్రీవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భం గా అయన మాట్లాడుతూ కొడంగల్ ఎమ్మేల్యేగా పట్నం నరేందర్‌రెడ్డిమరోసారి భారీ మెజార్టీతో గెలుపొందాలని కోరుకుంటూ శ్రీవారికి మొక్కులు చెల్లిం చుకున్నాట్లు వారు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

-రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి వాహిద్‌మియా

వికారాబాద్ మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్ అధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీకి రాజీనామ చేసి కాంగ్రెస్ పార్టీ కాండువా కప్పుకున్న జిన్నారం సర్పంచు వెంకటేశం

కోట్‌పల్లి,అక్టోబరు 17, ప్రభాతవార్త; తెలంగాణ రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ పార్టీ అని రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి వాహిద్‌మియా అన్నారు. మంగళవారం నాడు కోట్‌పల్లి మండల పరిధిలోని జిన్నారం గ్రామ సర్పంచు వెంకటేశం మరి యు వారి అనుచారులు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి వికారాబాద్ మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్ అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ. తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వం అని కాంగ్రెస్ పార్టీతోనే పల్లెలు అభివృద్ధి చెందుతాయన్నారు. ఎక్కడ చూసిన కాంగ్రెస్‌కే ప్రజలు మొగ్గు చూపుతున్నారన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగనే ప్రతి ఒక కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు వంటివి ఇవ్వడం జరుగుతుందన్నారు. తెలం గాణలో పేద ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ చేసింది ఏమిలేదన్నారు.గతంలో ప్రతి పల్లెలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివద్ది పనులే ఉన్నాయని బీఆర్ఎస్ పార్టీ చేసింది